# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 191 | ఆదివారం 07-07-2025 | పేజీలు : 12 | వెల-3




## రెవెన్యూ మాయాజాలం

**175 ఎన్నికల డీటీ పోస్టులపైనా దొంగాటే.. తాత్కాలిక పోస్టులను పర్మినెంట్ చేస్తామంటూ ప్రతిపాదన ఈసీ, జీఏడీ కుదరదని తేల్చినా.. మళ్లీ మళ్లీ అదే పాట**






# కళాశాలలో ఫీజుల దోపిడీ..!

### పట్టించుకోని ఇంటర్ బోర్డు అధికారులు

**జిల్లాలో 161 ప్రైవేటు, కార్పొరేట్ ఇంటర్ కళాశాలలు.**

**అనధికారికంగా హాస్టళ్ల నిర్వహణ**

**ఇరుకైన గదులు, వసతులు లేక ఇబ్బందులు**

ఇంటర్మీడియట్ ప్రైవేటు కళాశాలల్లో యాజమాన్యాల దోపిడీకి అధికారులు గేట్లు ఎత్తేశారు. కళాశాల హాస్టళ్లకు అనుమతులు లేకపోయినా కోట్లాది రూపాయల దోపిడీకి అవి చిరునామాగా మారాయనే విమర్శలు వస్తున్నాయి. కర్నూలు జిల్లాలో 161 ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వాటిలో హాస్టళ్ల నిర్వహణకు సంబంధించి అనుమతులు లేవు. కాలేజీ , హాస్టల్ ఫీజులతో కలిపి ఏడాదికి ఒక్కో విద్యార్థి నుంచి రూ. 80వేలు నుంచి రూ. 2 లక్షల వరకు యాజమాన్యాలు వసూళ్లు చేస్తున్నాయి. అయితే ఇంటర్ బోర్డుకు మాత్రం ఎలాంటి ఫీజులు చెల్లించకుండా అధికారులతో మాట్లాడుకొని సరిపుచ్చుతున్నారు.

**కోర్సుల పేర్లు చెప్పి..** జిల్లాలోని ఇంటర్ కళాశాలలో సీట్లు వ్యాపారం జోరుగా సాగుతుంది. కళాశాలల్లో గ్రూపులను బట్టి భారీగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. కార్పొరేట్ కళాశాలలో స్పార్క్, ఎన్-20, ఏసీ, ఐఐటీ, నీట్, జేఈఈ వంటి కోర్సుల పేర్లు చెప్పి భారీ మొత్తంలో ఫీజులు గుంజుతున్నారు. ఈ కళాశాల హాస్టళ్లకు అనుమతులు లేవు. హాస్టళ్లను నడుపుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫీజుల రూపంలో లక్షలాది రూపాయలు వసూళ్లు చేస్తున్నారు. హాస్టల్ ఫీజు కాకుండా ప్రాక్టికల్, ల్యాబ్స్, లైబ్రరీ ఫీజులు అంటూ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. కార్పొరేట్, ప్రైవేటు

-మిగతా2లో

## కాంగ్రెస్ పాలనలో ఎరువులకూ కరవు



రాష్ట్రంలో ఎరువుల కొరతపై కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు
రైతు భరోసా, రుణమాఫీతో పాటు ఎరువుల కరవు కూడా వచ్చిందని ఆరోపణ
1.94 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల లోటుకు కారణమేంటని ప్రశ్న
రూ. 266 యూరియా బస్తా ధం రూ. 325కి ఎలా పెరిగిందని నిలదీత
ఎరువుల కృత్రిమ కొరతపై వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్

## భూ దందా



మొన్న మధురవాడ, ఇప్పుడు కోటనరవ
జీవీఎంసీ 88వ వార్డు పరిధిలో ఓపెన్‌స్పేస్ ధారాదత్తం
వైసీపీ హయాంలో ప్రతిపాదన
కూటమి హయాంలో ఆమోదం
ఈడబ్ల్యూఎస్ లేఅవుట్ వెనుక
12 ఎకరాల భూమి
అందులో లేఅవుట్ వేసేందుకు
కూటమి నేత ప్రణాళిక
ఆ భూమికి రోడ్డు
సదుపాయం లేకపోవడంతో తక్కువ ధరకు రైతుల నుంచి కొనుగోలుకు ఒప్పందం
ఆ భూమి ముందున్న ఓపెన్‌స్పేస్‌లో 180 గజాలు
తమకు ఇస్తే తమ భూమిలో అంతేభూమిని
జీవీఎంసీకి బదలాయిస్తామంటూ
రైతు ద్వారా దరఖాస్తు
ఈ ఏడాది మార్చిలో భూ మార్పిడికి
ప్రభుత్వం అనుమతి

వివరాలు 2లో

## బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ



ప్రపంచ సంస్థల పనితీరుపై టెక్నాలజీ పదాలతో విమర్శలు
ఐరాస భద్రతా మండలిలో వెంటనే సంస్కరణలు చేపట్టాలని డిమాండ్
గ్లోబల్ సౌత్ దేశాల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం
మోదీ వాదనకు మద్దతు పలికిన బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డ సిల్వా

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచ యవనికపై భారత్ గళాన్ని మరోమారు బలంగా వినిపించారు. ప్రస్తుత అంతర్జాతీయ సంస్థల పనితీరు 21వ

# రెవెన్యూ మాయాజాలం

మండల స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి భూసమస్యలకు పరిష్కారం చూపాల్సిన రెవెన్యూ శాఖ అందుకు భిన్నమైన దారిలో నడుస్తోంది. జగన్ ప్రభుత్వంలో అడ్డగోలుగా స ృష్టించిన 300 డీటీ పోస్టులను రెగ్యులరైజ్ చేసే ప్రయత్నం బెడిసికొట్టడంతో.. ఎన్నికల కమిషన్ పరిధిలోని 175 డీటీ పోస్టులను (డిప్యుటేషన్‌పై నియమించేవి) పర్మినెంట్ చేస్తామంటోంది. ఆ 300 పోస్టుల్లో వీటిని చూపించే ప్రయత్నం చేస్తోంది. అవి తాత్కాలిక పోస్టులేనని.. వాటిని శాశ్వత పోస్టుల జాబితాలో చేర్చడం కుదరదని, వాటికి పదోన్నతులు కూడా వర్తించవని సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ), ఎన్నికల కమిషన్ (ఈసీ) ఇప్పటికే పలుమార్లు తేల్చిచెప్పినా వినిపించుకోవడం లేదు. దరిమిలా ఈ మొత్తం పరిణామాలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో లక్షలాది మంది ప్రజలు భూ సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఒక్కసారి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తేనే 5 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిష్కరించేందుకు మండలాల్లో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్(డీటీ)లు తగినంత మంది లేరు. 697 తహశీల్దార్ పోస్టులకు 470 రెగ్యులర్ అధికారులే ఉన్నారు. మిగిలినవాటికి ఇన్‌చార్జులే దిక్కు. డీటీల పరిస్థితీ ఇంతే. మండల కార్యాలయాల్లోని ఉద్యోగ ఖాళీల భర్తీ, పదోన్నతుల అంశంలో నెలకొన్న ప్రతిష్టంభన, న్యాయపరమైన సమస్యలను పట్టించుకోకుండా.. వాటికి ఓ పరిష్కారం చూపకుండా.. ప్రజలతో ప్రత్యక్ష సంబంధం లేని ఎన్నికల డీటీ పోస్టుల రెగ్యులరైజేషన్ గురించి రెవెన్యూ శాఖ పరుగులు తీస్తోంది. రాష్ట్రంలో 2019 ఎన్నికలకు ముందు.. ఎన్నికల విధుల కోసం 175 ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ పోస్టులను ఏర్పాటు చేశారు. ఇది కేవలం ఎన్నికల నిర్వహణ కోసమేనని, డిప్యుటేషన్‌పైనే వీటిని భర్తీచేయాలని అప్పటి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో) గోపాలక ృష? ద్వివేది ఉత్తర్వులు (జీవో 12) జారీ చేశారు. ఈ పోస్టుల కాలపరిమితి 2024 మార్చిలో ముగిసిపోయింది. దీంతో మరో ఏడాదిపాటు అంటే 2025 మార్చి వరకు వాటి కాలపరిమితిని ఆర్థిక శాఖ పొడిగించింది. నిజానికి ఈ పోస్టులను క్రమబద్ధీకరించాలని ఈ శాఖను ఓ ఉద్యోగ సంఘం నాయకుడు కోరగా.. తిరస్కరించింది. ఈ 175 పోస్టులు తాత్కాలికమేనని, వాటిని శాశ్వత పోస్టుల జాబితాలో చూపలేమని ఉత్తర్వులో పేర్కొంది. ఎన్నికల డీటీ పోస్టులకు 50 శాతం కేంద్రం, మరో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు చెల్లిస్తాయని.. ఈ పోస్టుల అవసరం తీరిన తర్వాత డిప్యుటేషన్లు రద్దయిపోతాయని కూడా తేల్చిచెప్పింది. తదనుగుణంగా ఈ డిప్యూటీ తహశీల్దార్ల ఉద్యోగాల తాజా గడువు ముగిసిపోయింది. ఇప్పుడు మరో 9 నెలలు పొడిగించాలని రెవెన్యూ శాఖ ప్రతిపాదించింది. రానున్న స్థానిక ఎన్నికల ద ృష్ట్యా పొడిగించే అవకాశముంది. అయితే వీటిని పర్మినెంట్ చేయాలని రెవెన్యూ శాఖ గత ఏడాదిలోనే ప్రతిపాదన పంపింది. ఈసీ, జీఏడీ రెండూ తిరస్కరించాయి. దీంతో పర్మినెంట్ చేసే అవకాశం ఇక లేదని తేలిపోయింది.

**..అదే జరిగితే ఆ అక్రమాలను ఆమోదించినట్లే..!** జగన్ ప్రభుత్వంలో ఓ అధికారి తన స్వార్థం కోసం 300 డీటీ పోస్టులను స ృష్టించిన సంగతి తెలిసిందే. ఈ పోస్టులను శాశ్వత ఉద్యోగాల జాబితాలో చూపాలన్న ప్రయత్నాలను జీఏడీ, ఆర్థిక శాఖ అడ్డుకున్నాయి. దీంతో దొడ్డిదారిన ఆ పోస్టులను మరో రూపంలో రెగ్యులరైజ్ చేయించేందుకు రెవెన్యూ శాఖ ఎత్తులు వేస్తోంది. ఎన్నికల కమిషన్ వద్ద డిప్యుటేషన్‌పై పనిచేస్తున్న 175 మంది డీటీలను ఈ పర్మినెంట్ ఉద్యోగాల జాబితాలో చూపించి.. వారికిచ్చిన అడహాక్ పదోన్నతులను రెగ్యులరైజ్ చేయాలని చూస్తోంది. గతంలో రెవెన్యూ శాఖ 2023లో ఒకసారి, గత ఏడాది సాధారణ ఎన్నికలకు ముందు మరోసారి ఇలాంటి ప్రయత్నాలే చేసింది. అయితే ఆ 175 డీటీ పోస్టులు రెగ్యులర్ ఉద్యోగాలు కావని.. డిప్యుటేషన్‌పై తీసుకున్న తాత్కాలిక పోస్టులని.. వాటిని శాశ్వత ప్రాతిపదికన చూడలేమని ఎన్నికల కమిషన్, జీఏడీ 2024 ఏప్రిల్‌లోనే స్పష్టం చేశాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లోనూ పునరుద్ఘాటించాయి. అయినా రెవెన్యూశాఖ మళ్లీ అదే ప్రయత్నం చేస్తోంది. ఒకవైపున 9 నెలల పాటు ఆ పోస్టుల పొడిగింపు కోరుతూ.. మరోవైపు వాటిని శాశ్వత ఉద్యోగాలుగా చూడాలని ఫైళ్లు పంపింది. ఒకవేళ ఈ పోస్టులను కూడా జగన్ ప్రభుత్వం లో అడ్డగోలుగా స ృష్టించిన 300 జాబితాలో భాగంగా చూసి రెగ్యులరైజ్ చేస్తే.. రెవెన్యూశాఖ లేదా జీఏడీ ఆధ్వర్యంలోని ఈసీ జీతాలివ్వాల్సి ఉంటుంది. అదీగాక జగన్ ప్రభుత్వం స ృష్టించిన 300 పోస్టుల్లో వాటిని కలిపితే.. ఆనాడు జరిగిన అక్రమాలను ఆమోదించినట్లవుతుందని సీనియర్ అధికారులు చెబుతున్నారు. జీఏడీ, ఆర్థికశాఖ పదే పదే తిరస్కరిస్తున్నా దొడ్డిదారిలో ఫైళ్లు పంపడం వెనుక గతం లో రెవెన్యూలో పనిచేసిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారితో పాటు ఒక ఉద్యోగ సంఘం నేత పాత్ర ఉందని ఆ శాఖలో చర్చ జరుగుతోంది.

## ఓపెన్‌గా భూ దందా

విశాఖలో పార్కులు /ఓపెన్‌స్పేస్‌లను గుట్టుచప్పుడు కాకుండా ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసేస్తున్నారు. వాటి వెనుక భూములు కలిగి వున్నవారు స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా పైరవీలు చేసుకుని విలువైన జీవీఎంసీ భూమిని చేజిక్కించుకుంటున్నారు. తద్వారా రహదారి సదుపాయం లేక నిరుపయోగంగా ఉన్న తమ భూములకు విలువ పెంచుకుని భారీగా లబ్ధిపొందుతున్నారు. మధురవాడ జోన్-2 బటర్‌ఫ్లై పార్కులోని 489 గజాల జీవీఎంసీ స్థలాన్ని ప్రైవేటువ్యక్తికి బదలాయించిన విషయం ఇటీవల బయటపడగా, తాజాగా 88వ వార్డు పరిధిలో జీవీఎంసీకి చెందిన ఓపెన్‌స్పేస్‌లోని 180 గజాలను ప్రైవేటు భూమికి రహదారి నిర్మాణం నిమిత్తం బదలాయించిన విషయం వెలుగులోకి వచ్చింది. దీని వెనుక కూడా కూటమికి చెందిన ఒక ప్రజా ప్రతినిధి చక్రం తిప్పారని ప్రచారం జరుగుతోంది. జీవీఎంసీ జోన్-6 పరిధి కోటనరవలో సర్వే నంబరు 10-9బిలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యూఎస్) కోసం 1981లో లేఅవుట్ వేశారు. లేఅవుట్‌లోని ప్లాట్లన్నింటిలోనూ భవన నిర్మాణాలు జరిగిపోయాయి. లేఅవుట్ మధ్య కోటనరవ నుంచి షీలానగర్ వెళ్లే రోడ్డు ఉంది. ఆ రోడ్డును ఆనుకుని సుమారు 450 గజాలను ఓపెన్‌స్పేస్ కింద విడిచిపెట్టారు. ఆ స్థలం ఇప్పటికీ ఖాళీగానే ఉంది. అందులో ఆక్రమణలు జరగడంతో పెందుర్తి తహశీల్దార్ ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటుచేశారు. ఇదిలావుండగా లేఅవుట్‌కు ఉత్తరం వైపు సుమారు 20 ఎకరాల వ్యవసాయభూమి ఉంది. రైతులు ఆ భూముల్లోకి వెళ్లాలంటే ఓపెన్‌స్పేస్‌కు తూర్పు వైపున గల ఇళ్ల కోసం నిర్మించిన పది అడుగుల రహదారి ఒక్కటే మార్గం. ఈడబ్ల్యూఎస్ లేఅవుట్‌తోపాటు నరవ-షీలానగర్ రోడ్డును ఆనుకుని ఉన్న స్థలాలన్నీ అభివ ృద్ధి చెందాయి. లేఅవుట్‌కు ఉత్తరభాగంలో ఉన్న వ్యవసాయ భూములు కూడా నివాసాలు, వాణిజ్య సముదాయాల నిర్మాణానికి అనుకూలంగా ఉన్నప్పటికీ రోడ్డు సదుపాయం లేకపోవడంతో ఖాళీగా ఉండిపోయాయి. లేఅవుట్‌లో ఓపెన్‌స్పేస్‌గా కేటాయించిన స్థలంలో కొంతభూమిని తీసుకుని ప్రస్తుతం ఉన్న పది అడుగులు రోడ్డును 40 అడుగులకు విస్తరిస్తే వ్యవసాయ భూముల్లో బహుళ అంతస్థుల భవనాల నిర్మాణానికి అవకాశం కలుగుతుంది.

**వైసీపీ నేతతో వ్యవహారం** ఈ విషయాన్ని గుర్తించిన ఓ టీడీపీ నేత ...రైతుల భూములపై కన్నేశారు. కానీ అప్పటికి వైసీపీ అధికారంలో ఉంది. దాంతో వైసీపీకి చెందిన నేత ద్వారా వ్యవహారం నడిపించారు. లేఅవుట్ ఓపెన్‌స్పేస్‌లోని 180 గజాల స్థలాన్ని ఈడబ్ల్యూఎస్ లేవుట్‌లోని పది అడుగుల రోడ్డు విస్తరణకు కేటాయిస్తే, వెనుక భూములకు రోడ్డు సదుపాయం కలుగుతుందని, ప్రతిగా 180 గజాల భూమిని మిగిలిన ఓపెన్‌స్పేస్‌కు కలిసేలా ఇస్తామం టూ మళ్ల రమణ అనే వ్యక్తితో 2023 జూన్ 19న జీవీఎంసీకి దరఖాస్తు చేయించారు. దీనిపై తనకు సన్నిహితుడైన వైసీపీ నేత ద్వారా జీవీఎంసీ అధికారులపై ఒత్తిడి చేసి, ప్రతిపాదనను కౌన్సిల్‌లో చర్చకు పెట్టకుండా అడ్డదారిలో ముందస్తు ఆమోదం పొంచి, రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. అయితే ఎన్నికల హడావిడి మొదలవ్వడంతో ఆ ప్రతిపాదన ఆగిపోయింది. తర్వాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ ప్రతిపాదనను ఆమోదింపజేసే బాధ్యతను కూటమి నేత తీసుకున్నారు. పలుమార్లు సంబంధిత శాఖల అధికారులపై ఒత్తిడి చేయడంతో ఈ ఏడాది మార్చి ఐదున ఓపెన్‌స్పేస్‌లోని 180 గజాల స్థలాన్ని లేఅవుట్ వెనుక ఉన్న రైతుల భూముల్లో లేఅవుట్ వేసుకోవడానికి వీలుగా కేటాయించడంతోపాటు రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేసేలా ఆదే శిస్తూ జీవీఎంసీకి మెమో జారీచేసింది. ఇందులో లొసుగులున్నాయనే భావనతో నాడు జీవీఎంసీ ఇన్‌చార్జి కమిషనర్‌గా వ్యవహరించిన జిల్లా కలెక్టర్ ఎంన్‌హరేంధిరప్రసాద్ జాప్యం చేయడంతో భూ బదలాయింపు ప్రక్రియ పూర్తికాలేదు. మధురవాడ జోన్-2 ఆరో వార్డు పరిధి బటర్‌ఫ్లై పార్కులోని 489 గజాల స్థలాన్ని వెనుకవున్న ప్రైవేటు వ్యక్తుల భూమికి బదలాయించినవిషయం 'ఆంధ్రజ్యోతి'లో శుక్రవారం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కోటనరవలోని ఈడబ్ల్యూఎస్ లేఅవుట్‌లోని ఓపెన్‌స్పేస్‌ను కూడా అదే మాదిరిగా ప్రైవేటు వ్యక్తుల భూమికి బదలాయించారంటూ పలువురు 'ఆï్రర?ధజ్యోతి'కి సమాచారం ఇచ్చారు. దీనిపై టౌన్‌ప్లానింగ్ అధికారుల వద్ద ఆరా తీయగా ఏపీఎంఆర్‌యూడీఏ చట్టం-2016లోని సెక్షన్ 93 ప్రకారం జీవీఎంసీ భూమిని ప్రైవేటు భూమికి బదులుగా మార్పిడి చేసుకునే వెసులుబాటు ఉందని, దాని ప్రకారమే తాము ముందుకువెళ్లామని వివరణ ఇవ్వడం విశేషం.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా!!అసత్యపు ఆరోపణలతో, అబద్ధపు ప్రచారాలతో ఏమి చేయలేరు

**కోగిల మహేష్**
**(తెలంగాణ రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు)**

ములుగు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక ) జులై 6: దళిత బంధు ఇప్పిస్తానని లక్షల రూపాయలు నేను తీసుకున్నట్లు ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా ...నేను సవాలు చేస్తున్న ఏ ఒక్క దళిత బిడ్డ దగ్గర కనీసం సింగిల్ టీ కోసం డబ్బులు తీసుకున్నానని నిరూపిస్తే ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ముక్కు నేలకు రాస్తా కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా!!అసత్యపు ఆరోపణలతో, అబద్ధపు ప్రచారాలతో నా యొక్క ప్రతిష్టను దిగజార్చాలని మీరు చేసే ప్రయత్నాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారు....

**మీరెన్ని కుట్రలు చేసిన నా ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు** ప్రతిపక్ష నాయకుడిగా మీయొక్క తప్పులను ప్రశ్నిస్తున్నానని, ప్రజల తరపున పోరాడుతున్నానని జీరి?ంచుకోలేక బురదల్లే ప్రయత్నం మీరు చేస్తున్నారు రెండో విడత దళిత బంధు జాబితాలో మీ పేర్లు పెడతామని దళిత బంధు పథకం ఇప్పిస్తామని అమాయకపు దళితుల దగ్గర జిల్లాలో కోట్లాది రూపాయలు వసూలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల జాబితా మా దగ్గర ఉంది. ..త్వరలోనే సమయం ఇస్తే మంత్రి కి అందజేస్తాం మీరు ఎన్ని ఆధారాలు లేని అబద్ధపు నిందలు వేసిన నా ఊపిరి ఉన్నంతవరకు ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటా! ! చిత్తశుద్ధి ఉంటే రెండో విడత దళిత బంధు నిధులు జిల్లా కలెక్టర్ అకౌంట్లో ఇప్పటికీ ఉన్నాయి ...వాటిని ఇప్పించి దళితుల న్యాయం చేసే విధంగా మాట్లాడండి. ... ఎన్నికల మేనిఫెస్టోలో దళితుల ఓట్లు దండుకోవడానికి అంబేద్కర్ అభయ హస్తం పథకం పెడతామని ప్రతి కుటుంబానికి 12 లక్షల రూపాయలు అందజేస్తామని దళితుల ఓట్లు దండుకొని ప్రభుత్వంలోకి వచ్చి 18 నెలలైనా ఆ పథకం ఊసే లేకుండా చేస్తూ దళితుల నోట్లో మన్ను కొట్టిన మీరు ఈరోజు దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు రాష్ట్రంలో లక్ష మంది దళిత బిడ్డల కుటుంబాలకు న్యాయం జరగాలని గత 16 నెలలుగా జేబులో రూపాయి రూపాయి పోగేసుకొని రాష్ట్రమంతా తిరుగుతూ పోరాటం చేస్తుంటే దళిత జాతిలో పుట్టి మమ్మల్ని విమర్శించడం మీయొక్క విజ్ఞతకే వదిలేస్తున్నా !!ముమ్మాటికి మీరు దళిత ద్రోహులే అగ్రవరా?ల నాయకులు ఆడిస్తున్న ఆటలో మీరు పావులు మాత్రమే మిమ్మల్ని దళిత జాతి క్షమించదు అని హెచ్చరించారు



## యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన ములుగు జిల్లా క్రీడాకారులను అభినందించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజ సూర్య**

ములుగు జిల్లా బ్యూరో (పల్లె వెలుగు ) జూలై 6: యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజ సూర్య అన్నారు. ఈరోజున ములుగు జిల్లా క్రీడాకారులు జులై 11 నుంచి 13 వరకు ఉత్తనూర్ గద్వాలలో జరుగబోయే రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ కు ఎంపికైన ములుగు జిల్లా క్రీడాకారులను అభినందించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజ సూర్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు దక్కుతుందని అదేవిదంగా నిత్యం క్రీడల్లో సాధన చేస్తే మానసిక ఉల్లాసం కలుగుతుందని , యువత క్రీడా సూర్తితో ముందుకు సాగాలని పేర్కొన్నారు , అదేవిదంగా క్రీడాకారులకు బాస్కెట్ బాల్ కిట్లు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్ రైజర్స్ హై స్కూల్ కరస్పాండెంట్ పెట్టం రాజు మరియు ములుగు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి , సీనియర్ నాయకులు నల్లేల భరత్ కుమార్ , యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ , పి ఈ టీ శ్రీకాంత్,బాస్కెట్ బాల్ కోచ్ అంబాల వంశీ తదితరులు పాల్గొన్నారు.



## ఫీజుల దోపిడీ..!

కళాశాలల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ఫీజులు గుంజుతున్నా పట్టించుకునే వారే లేరు.

సౌకర్యాలు అంతంత మాత్రమే కళాశాల హాస్టళ్లలో సౌకర్యాలు కూడా అంతంత మాత్రమే. ఇరుకైన గాలి, వెలుతురు లేని గదుల్లో సామర్థ్యానికి మించి విద్యార్థులను ఉంచుతున్నారు. 100 మంది సామర్థ్యం గల భవనంలో 500 మందికి పైగా విద్యార్థులు ఉంటు న్నారు. సరిపడు స్నానపు గదులు, మరుగుదొడ్లు ఉండవు. విద్యార్థులు తమ అవసరాలను తీర్చుకునేందుకు గంటల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి.

**నిబంధనలకు తూట్లు** ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనల ప్రకారం కళాశాలకు ఆట, వాహనాల పార్కింగ్ స్థలాలు, అగ్నిమాపక శాఖ నుంచి ఎన్‌ఓసీ ఉండాలి. బాలబాలికలకు వేర్వేరుగా మరుగుదొడ్డి, స్నానపు గదులు ఉండాలి. ల్యాబ్, లైబ్రరీ సౌకర్యాలు ఉండాలి. వీటితో పాటు సైన్స్ విభాగానికి సంబంధించి రెండు వేల చదరపు అడుగులు, ఆర్ట్స్ విభాగానికి సంబంధించి 1200 చదరపు గదులు ఆటస్థలం ఉండాలి. ఇవి ఎక్కడా అమలు కావడం లేదు. మామూళ్ల మత్తుకు అలవాటు పడిన అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేసి అంతా ఒకే అంటూ కార్పొరేట్, ప్రైవేటు కళాశాలలకు అనుమతులు ఇస్తున్నారు.

**ప్రభుత్వం అనుమతి ఇవ్వడం లేదు..** ప్రైవేట్ జూనియర్ కళాశాల వసతిగ ృహాలకు ఇంటర్మీడియట్ బోర్డు అనుమతి ఇవ్వడం లేదు. గతంలో 2014 సంవత్సరం కంటే ముందు ఉండేది. ప్రస్తుతం మున్సిపాలిటీ లేదా నగరపాలక సంస్థ నుంచి కళాశాలల యజమాన్యాలు అనుమతి పొందుతున్నాయి. ఈ విషయాన్ని కర్నూలు మున్సిపల్ కమిషనర్ ద ృష్టికి తీసుకెళ్లాం. తాము భవనానికి మాత్రమే అనుమతి ఇస్తామని ఆయన చెప్పారు. హాస్టల్ నిర్వహణకు ఎవరు అనుమతి ఇస్తారో స్పష్టత కొరవడింది.

**సురేష్ బాబు, డీఐఈవో, కర్నూలు జిల్లా**

**హాస్టళ్లను మూసివేయాలి** జిల్లాలోని ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలో అనుమతులు లేని హాస్టళ్లను మూసివేయాలి. సౌకర్యాలు లేకపోయినా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలకు వేలు ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. ఇంటర్ బోర్డు అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

**నాగరాజు, ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**హాస్టళ్లు చాలా అధ్వానం** ప్రైవేటు కార్పొరేట్ కళాశాలల హాస్టళ్లు చాలా అధ్వానంగా ఉన్నాయి. విద్యార్థుల సంఖ్యకు సరిపడు స్నానపు గదులు, మరుగుదొడ్లు లేవు. గాలి వెలుతురు కూడా ఉండదు. విద్యార్థులు చీకట్లో మగ్గుతున్నా యాజమాన్యాలకు పట్టడం లేదు.

## కాంగ్రెస్ పాలనలో ఎరువులకూ కరవు

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు కష్టాలు తప్పడం లేదని, రైతు భరోసా, రుణమాఫీ హామీలతో పాటు ఇప్పుడు ఎరువులకు కూడా తీవ్రమైన కరవు ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వ్యవసాయం కోసం అప్పులు తెచ్చినా, కనీసం ఒక ఎరువుల బస్తా కూడా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1.94 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల లోటు ఎందుకు ఏర్పడిందో ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మార్కెట్‌లో కేవలం రూ. 266కు దొరకాల్సిన యూరియా బస్తా ధర ఇప్పుడు రూ. 325కి పెరిగిందని, ఈ ధరల పెరుగుదలకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. కొంతమంది కావాలనే క ృత్రిమ కొరతను స ృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. దీని వెనుక ఎవరున్నారో తేల్చేందుకు తక్షణమే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే ద ృష్టి సారించాలని కేటీఆర్ అన్నారు.

## బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ

శతాబ్దపు సవాళ్లను ఎదుర్కోవడానికి ఏమాత్రం సరిపోదని, వాటిలో తక్షణమే సమూల సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. కాలం చెల్లిన పద్ధతులతో ప్రపంచాన్ని నడిపించలేమని స్పష్టం చేస్తూ, తన వాదనకు పదునైన సాంకేతిక ఉపమానాలను జోడించారు. బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు వేదికగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

**నెట్‌వర్క్ లేని ఫోన్ల వంటివి...!** సదస్సులో ప్రసంగించిన ప్రధాని మోదీ, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (%ఖచీూజ%) వంటి సంస్థల వైఫల్యాన్ని సూటిగా, సునిశితంగా విమర్శించారు. “20వ శతాబ్దపు టైప్‌రైటర్‌పై 21వ శతాబ్దపు సాఫ్ట్‌వేర్‌ను నడపడం అసాధ్యం” అంటూ ప్రపంచ సంస్థల కాలం చెల్లిన స్వరూపాన్ని ఎత్తిచూపారు. అంతేకాదు, ప్రపంచంలోని మెజారిటీ దేశాల (గ్లోబల్ సౌత్) వాణికి ప్రాతినిధ్యం వహించని సంస్థలు.. “సిమ్ కార్డు ఉండి కూడా నెట్‌వర్క్ లేని మొబైల్ ఫోన్ల” వంటివని ఆయన సెటైర్లు వేశారు. ఇలాంటి సంస్థల వల్ల ప్రపంచానికి ఒరిగేదేమీ ఉండదని పరోక్షంగా చురకలంటించారు.

**80 ఏళ్లుగా అప్‌డేట్ లేని వ్యవస్థలు** ప్రతి వారం క ృత్రిమ మేధ (%ూ×%) వంటి సాంకేతికతలు కొత్త అప్‌డేట్‌లతో వస్తున్న ఈ యుగంలో, సుమారు 80 ఏళ్లుగా కీలక ప్రపంచ సంస్థల్లో ఎలాంటి మార్పులు రాకపోవడం ఆందోళనకరమని మోదీ అన్నారు. ఐరాస భద్రతా మండలితో పాటు ప్రపంచ వాణిజ్య సంస్థ (%ఔూ%), బహుళపాక్షిక అభివ ృద్ధి బ్యాంకులు (%వీణదీం%) వంటి వ్యవస్థల స్వరూపంలో మార్పులు రావాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. గ్లోబల్ సౌత్ దేశాల ఆకాంక్షలకు, ప్రయోజనాలకు ఈ సంస్థల్లో సరైన ప్రాధాన్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణ మార్పుల నిధులు, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, సుస్థిర అభివ ృద్ధి లక్ష్యాల వంటి అంశాల్లో ఈ దేశాలకు కేవలం హామీలే మిగులుతున్నాయని, ఆచరణలో పురోగతి శూన్యమని విమర్శించారు. ఇటీవల బ్రిక్స్ కూటమిని విస్తరించడం, మారుతున్న కాలానికి అనుగుణంగా మారగలమన్న మన సంకల్పానికి నిదర్శనమని, ఇదే స్ఫూర్తిని ఇతర అంతర్జాతీయ వేదికల సంస్కరణల్లోనూ చూపాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ వాదనకు సదస్సుకు ఆతిథ్యమిస్తున్న బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డ సిల్వా బలమైన మద్దతు పలికారు. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం బలంగా ప్రయత్నిస్తున్న దేశాల్లో భారత్, బ్రెజిల్ ముందువరుసలో ఉన్న నేపథ్యంలో మోదీ వ్యాఖ్యలకు అంతర్జాతీయంగా ప్రాధాన్యం ఏర్పడింది.

## బానకచర్ల హెడ్ రెగ్యులేటర్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదిలిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య

ఐదువేల క్యూసెక్కులు మద్రాస్ కాలువకు 1000 క్యూసెక్కులు కేసి కెనాల్ కు వదిలిన ఎమ్మెల్యేలు వరుణ దేవుడు కరుణించి గత సంవత్సరం కంటే ఇరవై ఒక్క రోజులు ముందుగానే పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్. ద్వారా రైతులకు నీరు అందిస్తున్నాం. రైతులు కూడా సకాలంలో పంటలు వేసుకుని నీటిని వ ృధా కాకుండా చేయాలి. సకాలంలో పంటలు వేసుకొని మంచి దిగుబడి సాధించాలి. చివర్లో పంటలు వేసుకుంటే రైతులు నీటికి ఇబ్బందులు పడాల్సి వస్తుంది శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శ్రీశైల జలాశయం గేటు లీకేజీ పై స్పందించన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వరద ప్రవాహం భారీగా వచ్చినప్పుడు గేట్ల లీకేజీ సర్వసాధారణం లీకేజ్ వల్ల శ్రీశైల డాం కు ఎటువంటి ప్రమాదం లేదు గేట్లకు ఏదైనా ప్రమాదం ఉంటే వెంటనే ప్రమాదాన్ని నివారించే టెక్నాలజీ, ఇంజనీర్లు మన వద్ద ఉన్నారు %మీూా% బుడ్డా రాజశేఖరరెడ్డి

## జయశంకర్ వర్సిటీలో చెట్ల తొలగింపుపై దుమారం.. క్లారిటీ ఇచ్చిన అధికారులు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న కార్యక్రమానికి కొద్ది గంటల ముందు హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో చెట్లను నరికివేయడం తీవ్ర వివాదానికి దారితీసింది. వన మహోత్సవం కోసం కొత్త మొక్కలు నాటడానికి ఉన్న చెట్లను కూల్చివేయడమేమిటని విద్యార్థులు ప్రశ్నించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దుమారం రేగింది. అయితే, ఈ ఆరోపణలపై యూనివర్సిటీ అధికారులు స్పష్టతనిచ్చారు. శనివారం రాత్రి భారీ యంత్రాలతో క్యాంపస్‌లోని చెట్లను తొలగించడంపై కొందరు విద్యార్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సోమవారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా వన మహోత్సవం జరగనుండగా, ఇలా చెట్లను కూల్చివేయడం సరికాదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జనయ్య, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవమని కొట్టిపారేశారు. పర్యావరణానికి హాని కలిగించే చెట్లను మాత్రమే తొలగిస్తున్నామని ఆయన వివరించారు. క్యాంపస్‌లోని 150 ఎకరాల్లో ఉన్న సుబాబుల్, యూకలిప్టస్ చెట్లు భూగర ్భజలాలను విపరీతంగా తగ్గించి, నేల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని వీసీ తెలిపారు.

# సంక్షేమం.. అభివృద్ధి.. కూటమి ప్రభుత్వం ఆకాంక్ష.

## నాడు వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం.... నేడు కూటమి ప్రభుత్వం ఎర్పడి ఒక సంవత్సరం కాలానికే.... రాయచోటి నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు రాయచోటి నియోజకవర్గంలో ఇప్పటికే 345 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి ఐటీడీపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జి. నాగేంద్ర నాయుడు.

**రాయచోటి పల్లె వెలుగు జూలై 6** ఐటీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జి.నాగేంద్ర నాయుడు మీడియా సమావేశంలో మాట్లాడుతూ....కూటమి ప్రభుత్వం అధికారములోనికి వచ్చిన మొదటి సంవత్సరములోనే అటు సంక్షేమం పలాలతో పాటు రాయచోటి నియోజకవర్గంలో 345 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు జరిగాయని గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని, మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని కొనియాడారు. రాయచోటి నియోజకవర్గానికి జలజీవన్ మిషన్ క్రింద 240 కోట్ల రూపాయలతో ఆరు మండలాల్లో వున్న 910 పల్లెలకు త్రాగునీటి సౌకర్యం కల్పించడం జరిగింది. రాయచోటి నియోజకవర్గంలో 7,76,25000/- రూపాయలతో 375 గోకులం షెడ్డులు ఏర్పాటు చేయడం జరిగింది. రాయచోటి మున్సిపాలిటి ప్రభుత్వ ఆసుపత్రి నందు 29 కోట్ల రూపాయలతో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ విభాగం ఏర్పాటుచేయడం జరిగింది. రాయచోటి మున్సిపాలిటి నందు 32 లక్షల రూపాయలతో సి.సి.డ్రైన్స్ నిర్మాణం చేయడం జరిగినది. పల్లెపండుగ పథకం క్రింద 33.96 కోట్ల రూపాయలతో గ్రామీణ ప్రాంతాలలో సి.సి. రోడ్లు నిర్మాణాలు జరిగాయి. రాయచోటి నియోజక వర్గములో 17.49 కోట్ల రూపాయలతో త్రాగునీటి సౌకర్యం క్రింద 271 బోర్లు వేయించి బోర్లకు మోటర్లు బిగించి దానికి పైపులైన్, విద్యుత్ మీటర్ల సౌకర్యం కల్పించడం జరిగింది. రాయచోటి నియోజక వర్గంలో 145 మంది రైతులకు 30 లక్షల రూపాయలతో వ్యవసాయ పనిముట్లు అందివ్వడం జరిగింది రాయచోటి నియోకవర్గంలో గత వై.సి.పి. ప్రభుత్వంలో మూసివేసిన 2 అన్నాక్యాంటీన్లను పునఃరుద్ధరించి మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఉచితంగా మూడుపూటలా రుచికరమైన భోజనం అందివ్వడం జరుగుతున్నది. రాయచోటి నియోజకవర్గంలో 41 లక్షల రూపాయలతో 101 అంగన్వాడి కేంద్రాలలో త్రాగునీటి సౌకర్యం మరియు 69 అంగన్వాడి కేంద్రాలలో టాయిలెట్స్ నిర్మాణం చేయడం జరిగినది. నియోజకవర్గంలో గతంలో పేదలు అనారోగ్యనపడి కార్పొరేట్ హాస్పిటల్ లలో వైద్యం చేపించుకోలేక ఇబ్బందులు పడి అప్పులపాలు అయ్యారు. ఈరోజు మంత్రి వర్యులు రాంప్రసాద్ రెడ్డి గారు తక్కువ రోజులలోనే.. సి.యం. రిలీఫ్ ఫండ్ క్రింద 150 మందికి 2,018,3116/- రూపాయలు అందించడం జరిగింది. పి.యం.జి.యస్.వై. గ్రాంట్ క్రింద 12 కోట్ల 85 లక్షలతో రామాపురం, సంబేపల్లి, రాయచోటి, గాలివీడు మండలాలో బి.టి. రోడ్లు నిర్మాణం చేయడం జరిగింది. రాయచోటిలోని 12 సాంఘీక సంక్షేమ వసతి గృహాలకు 3 కోట్ల రూపాయలతో మరమత్తులు చేసి మౌలిక వసతులు కల్పించడం జరిగింది. సమగ్ర శిక్షణ అభియాన్ క్రింద 17 పాఠశాల నందు 2.52 లక్షల రూపాయలతో మౌలిక వసతులు కల్పించడం జరిగింది రాయచోటి నియోజక వర్గంలోని అన్ని మండలాలోన్ని కె.జి.బి.వి. పాఠశాల నందు జూనియర్ కళాశాలలుగా మార్చుటకు 12.20 లక్షల రూపాయలతో అదనపు గదులు పనులు ప్రారంభించడం జరిగింది. గాలివీడు మండలం పి. కొత్తపల్లె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు 11 లక్షల వ్యయంతో అదనంగా 10 తరగతి గదులు నిర్మించడం జరిగింది. చిన్నమండెం మరియు రాయచోటి పట్టణ మాసాపేట నందుగల కె.జి.బి.వి. స్కూల్ నందు 10 లక్షల రూపాయల వ్యయంతో ఆర్.ఓ. వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయడం జరిగినది. 849 మంది రైతులకు 16.9 మెట్రిక్



టన్నుల జొన్న విత్తనాలు దాని యొక్క వ్యయం 11,69,000/- రూపాయలు వాటిని 75 శాతము సబ్సిడితో రైతులకు పంపిణి చేయడం జరిగింది. వేంపల్లె నుండి మదనపల్లె రోడ్డు (యన్.హెచ్.44) నిర్మాణం చేపట్టడం జరిగింది. మరియు కడప రాయచోటి (యన్.హెచ్. 40) రింగురోడ్డు 1.5 కిలోమీటర్లు 11కోట్ల రూపాయలతో రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైంది, రాష్ట్రం ఎంతో నష్టపోయింది. కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు జరుగుతా ఉంది. అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయడం జరిగింది. చెప్పిన మాట ప్రకారం మెగా డీఎస్సీ నిర్వహించడం జరిగింది. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్న ప్రతి ఒకరికి 15000 రూపాయలు ఇవ్వడం జరిగింది. దీపం పథకం కింద అర్హులకు మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇవ్వడం జరిగింది. అన్న క్యాంటీన్లు తెచ్చి పేదవాళ్ల ఆకలి తీర్చడం జరుగుతావుంది. వృద్దులు, వితంతువులకు 4 వేల రూపాయలు, దివ్యాంగులకు, కృష్ట వ్యాధి గ్రస్థులకు 6వేల రూపాయలు, కిడ్నీ, కాలేయం, తలసిమియా బాధితులకు, పూర్తిగా వైకల్యం కలిగిన వారికీ 15,000 వేల రూపాయలు చొప్పున మొత్తం 65 లక్షల మంది లబ్దిదారులకు పెన్షన్లు అందివడం జరుగుతావుంది. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి వతన్ నిసార్ గారు తదితరులు పాల్గనడం జరిగింది.

## ఈనెల 8వ తారీఖున జరుగు సిపిఐ పట్టణ 17వ మహా సభను జయప్రదం చేయండి .

### కె ప్రసాద్ సిపిఐ పట్టణ కార్యదర్శి .




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** ఈనెల ఎనిమిదో తేదీన జరుగు తీపి పట్టణ 17వ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు శాఖా మహాసభలలో భాగంగా సలీం నగర్ సిపిఐ శాఖ మహాసభ భూమిని శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. సీనియర్ కామ్రేడ్ షహీన్ షపతావిష్కరణ గావించడం జరిగింది . సలీం నగర్ నూతన శాఖను 9 మంది సభ్యులతో ఎన్నుకోవడం జరిగింది . శాఖ కార్యదర్శిగా భూమని శ్రీనివాసులు .సహాయ కార్యదర్శిగా. సుబ్బరాయుడు. ప్రకాష్ లను ఎన్నుకోవడం జరిగింది . ఈ శాఖ మహాసభకు సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు , మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, డాక్టర్ అమీర్ హాజరు కావడం జరిగింది. ర్యాలీ అనంతరం జరిగిన సభలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 8వ తారీఖున సిపిఐ పట్టణ 17వ మహాసభ ఉదయం 10 గంటలకు స్థానిక శ్రీనివాస నగర్ సెంటర్ నుండి రామకృష? డిగ్రీ కాలేజీ ప్రక్కన ఉన్న వివేకానంద ఆడిటోరియం వరకు భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం మహాసభ మొదలు కావడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు , సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కె రామాంజనేయులు , సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎన్ రంగనాయుడు , సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎస్ బాబా ఫక్రుద్దీన్ హాజరు కావడం జరుగుతుంది. కనుక సిపిఐ ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరడమైనది.

## చనిపోయిన జీవాలను (గొర్రెలు, పొట్టేళ్ళు)పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు.





**వేంపల్లి పల్లె వెలుగు జూలై 6** ఆదివారం ఉదయం పులివెందుల నియోజక వర్గం,వేంపల్లి మండలం లో కత్తులూరు,తాళ్ళపల్లి గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదం లో ట్రాక్టర్ కింద పడి 19 జీవాలుచనిపోయాయి,12జీవాలు తీవ్రంగా గాయపడ్డాయి. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,పులివెందుల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువకుమార్ రెడ్డి,ఉత్తన్న,నాగరాజు హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.జీవాలు తాటిమాకుల పల్లె గ్రామానికి చెందిన గోనమాకుల పల్లె గంగులయ్య కు చెందినవి. గంగులయ్య పేదవాడు, దళితుడు.ట్రాక్టర్ పులివెందుల కు చెందిన ఆనంద్ ది.గంగులయ్యకు తగిన నష్ట పరిహారం అందేటట్లు చర్యలు తీసుకోవాలని తులసి రెడ్డి ఎస్సై తిరుపేల నాయక్ కు సూచించారు.

## దర్జీ షఫీ వుల్లా మృతి ఎమ్మెల్యే సందర్శన



**బండిఆత్మకూరు పల్లె వెలుగు జూలై 7 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు దర్జీ షఫీ ఉల్లా శనివారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. ఈ సంఘటన తెలిసిన వెంటనే శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి లింగాపురం గ్రామానికి చేరుకున్నారు. దర్జీ షఫీవుల్లా పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. షఫీ ఉల్లా కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే బుడ్డా వెంట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ముమ్మడి కృషా?రెడ్డి, జాకీర్ ఖాన్, బాబు,జి సిపాలెం లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

## పచ్చిక బయళ్లను తలపిస్తున్న పంట కాలువలు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 7 :** పై ఫోటోలో కనిపిస్తున్నది పచ్చిక బయళ్లు అని భ్రమపడేరు సుమా! కాదు అవి కచ్చితంగా తెలుగంగ పంట కాలువలే! గత ఐదేళ్ల కాలం నుండి కాలువలు మరమ్మత్తుకు నోచుకోక పూడిపోయి పచ్చిక బయలు తలపిస్తున్నాయి. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామంలోని తెలుగు గంగ కాలువల పరిస్థితి ఇది. గ్రామంలో చాలా ఏళ్ల కాలం నుండి తెలుగు గంగ పంట కాలువలు మరమ్మతుకు నోచుకోలేదు. ఇందుకు ప్రధాన కారణం పంట కాలువల మరమ్మతులు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. కాలువల మరమ్మతులకు నిధులు లేకపోవడంతో అధికారులు కూడా మౌనంగా ఉండిపోయారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో పంట కాలువల మరమ్మతులు చేయాల్సిన అవసరం ఎంతో ఉందని రైతులు వాపోతున్నారు. కాలువలు మరమ్మతు చేయకపోతే పంట కాలువలు ద్వారా నీరు ఎలా పారుతుందని రైతులు ప్రశ్నిస్తున్నారు ఉపాధి పనులలో కూడా కాల్వ మరమ్మతులు చేపట్టలేదని, 20 రోజుల నుండి గ్రామంలో ఉపాధి పనులు చేపట్టడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఉపాధి పనులు చేపట్టే అవకాశం ఉన్న పెద్ద కాలువలు ఉన్న కారణంగా వాటికి ఉపాధి పనుల ద్వారా చేపట్టడం సాధ్యం కాదని టెక్నికల్ అసిస్టెంట్ అభిషేక్ రాజు పేర్కొన్నారు. పంట కాలువలు మరమ్మత్తు చేసేందుకు గాను ఆన్లైన్ ద్వారా ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఒకటి రెండు రోజుల్లో మంజూరయ్యే అవకాశం ఉందని వెంటనే పంట కాలువలు ఉపాధి పనుల ద్వారా చేపడతామని టెక్డికల్ అసిస్టెంట్ పేర్కొన్నారు.

## జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల బైక్ ర్యాలీ.

### 9న టేక్కే మార్కెట్ యార్డ్ నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీ, అనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొనాలని ప్రజలకు కార్మికులకు పిలుపు.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కార్మిక హక్కులను కాలరాస్తూ 44 కార్మిక చట్టాలను కుదింపు చేసి నాలుగు లేబర్ కోర్టుగా చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తూ జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని జులై 9న టేక్కే మార్కెట్ యార్డ్ నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీ, అనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొనాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా జులై 9న కార్మికుల సత్తా చాటేలా ఉండాలని జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్, జిల్లా కార్యదర్శి ,బాలవెంకట్, పి వెంకట లింగం ఏఐటియుసి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు ప్రజలకు కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, పట్టణ కార్యదర్శి కే మహమ్మద్ గౌస్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు లు మాట్లాడుతూ 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వ హాయంలో పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ కార్మికులను నయా బానిసలుగా చేసే విధానాలను



అనుసరిస్తున్నారని అందులో భాగంగానే బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదింపు చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తుందని తెలిపారు . దేశంలో లక్షలాదిమంది కార్మికులుగా పనిచేస్తున్న వారికి కనీస వేతనాలు నేటి వరకు అమలుకు నోచుకోవడం లేదని, కార్మికులందరికీ కనిస వేతనాలను అమలు చేయాలని, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో పెద్ద ఎత్తున పెరిగిపోతున్న నిరుద్యోగాన్ని నిర్మూలించడం కోసం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చెయ్యాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని అన్నారు . వ్యవసాయ కార్మికులకు 200 రోజులు పని దినాలు కల్పిస్తూ రోజువారి కూలీ వేతనాలను 600 రూపాయలు ఇవ్వలని, కార్మికులు చేసే పోరాటానికి రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున మద్దతు పలకడం జరిగిందని తెలిపారు . ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షులు భూమని శ్రీనివాసులు సిఐటియు నాయకులు గోపాల్, జైలాన్. వెంకట్రావు షఫీ లతోపాటు మరో 30 మంది 30 కి పైగా బైకులు తో కార్మికులు పాల్గొనడం జరిగింది.

## ముగిసిన ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు

**నంద్యాల ప్రతినిధి. జూలై 06 . (పల్లె వెలుగు ):**నంద్యాల నంది పైప్స్ బాడ్మింటన్ అకాడమీ నందు గత రెండు రోజులుగా జరుగుతున్న ఉమ్మడి జిల్లా స్థాయి.షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం ముగిశాయి.బహుమతి ప్రదానం కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా నంది గ్రూప్ అధినేత్రి సుజల ఈపోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రదానోత్సవం గావించారు. ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ సంఘం ఉపాధ్యక్షులు వంశిధర్ మాట్లాడుతూ ఈ పోటీలలో ఉమ్మడి జిల్లా నుండి దాదాపు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ సభ్యులు శేషిరెడ్డి, సంజీవరెడ్డీ, డాక్టర్ జనార్ధనరెడ్డి, కోచ్ నాగార్జున, చైతన్య మరియు క్రీడబిమానులు పాల్గొన్నారు.




## టెక్నాలజీతో కొత్త ముప్పు.. మీ మెదడును హ్యాక్ చేయొచ్చు!

మనిషి మెదడును హ్యాక్ చేయడం అనేది ఇప్పటివరకు సైన్స్ ఫిక్షన్ సినిమాల్లో చూశాం. కానీ, వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీతో ఇది భవిష్యత్తులో నిజమయ్యే ప్రమాదం ఉందని న్యూరోసైన్స్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా బ్రెయిన్-కంప్యూటర్ ఇంటర్‌ఫేస్ (బీసీఐ) టెక్నాలజీ ఈ సరికొత్త ముప్పునకు దారులు తెరుస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**టెక్నాలజీతో ముప్పు ఎలా?** ఆలోచనల ద్వారా కంప్యూటర్లు, ఇతర పరికరాలను నియంత్రించేందుకు బీసీఐ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. శరీరంలో అమర్చే ఇంప్లాంట్లు లేదా తలపై ధరించే సెన్సార్ల ద్వారా ఇది పనిచేస్తుంది. అయితే, ఈ సాంకేతికతే హ్యాకర్లకు ఒక ఆయుధంగా మారవచ్చని కార్నెల్ యూనివర్సిటీ అధ్యయనం హెచ్చరించింది. హ్యాకర్లు మెదడు నుంచి కంప్యూటర్‌కు వెళ్లే డేటాను అడ్డగించి, మన ఆలోచనలను చదివే ప్రమాదం ఉందని పరిశోధకులు చెబుతున్నారు.

అంతేకాదు, మెదడుకు పంపే సిగ్నల్స్‌ను తారుమారు చేసి మన భావోద్వేగాలు, నిర?యాలు, ప్రవర్తనను కూడా ప్రభావితం చేయవచ్చని నిపుణులు ఆందోళన చెందుతున్నారు. ఉదాహరణకు, పార్కిన్సన్ వ్యాధిగ్రస్తులకు వాడే డీప్-బ్రెయిన్ స్టిమ్యులేటర్లను హ్యాక్ చేసి, మెదడు పనితీరును మార్చేయగలరని యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ గ్లోబల్ క్యాంపస్ నివేదిక పేర్కొంది.

**మానసిక స్వేఛకు గ్యారెంటీ ఏది?** ఈ టెక్నాలజీ వల్ల 'న్యూరోప్రైవసీ' అనే కొత్త సమస్య తెరపైకి వచ్చింది. మన మెదడులోని డేటా బయటకు తెలిస్తే.

# తక్షణమే పొగాకు రైతులను ఆదుకోవాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వినతి





## క్యాబినెట్ సమావేశంలో చర్చించి నంద్యాల జిల్లా పొగాకు రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.

పల్లె వెలుగు నంద్యాల. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలోని పొగాకు రైతుల సమస్యలను పరిష్కరించాలని, నంద్యాల జిల్లాలో వెంటనే ప్రభుత్వమే పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, మార్క్ ఫెడ్ ద్వారా రైతుల వద్ద ఉన్న మొత్తం పొగాకును కొనుగోలు చేయాలని, రైతులను మోసం చేసిన ప్రైవేట్ కంపెనీల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు మరియు పొగాకు రైతులు కలిసి రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి ఆదివారం నాడు నంద్యాలలో వినతిపత్రం సమర్పించారు. అందుకు స్పందించిన మంత్రి త్వరలోనే జరగబోవు రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో చర్చించి నంద్యాల జిల్లా పొగాకు రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ .రాజశేఖర్ , జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు, జిల్లా ఉపాధ్యక్షులు వి .సుబ్బరాయుడు, ఎ.సురేష్ , సిపిఎం నాయకులు పి.నరసింహ పొగాకు రైతులు వెంకటేశ్వర గౌడ్, నారాయణ, శ్రీరాములు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ గతంలో రెండు నెలల నుండి నంద్యాల జిల్లాలో పొగాకు రైతాంగం ఆందోళన చేస్తున్న కలెక్టర్ గారి సహకారంతో జిల్లా వ్యవసాయ అధికారి సమక్షంలో పొగాకు ప్రైవేటు కంపెనీల ప్రతినిధులు వచ్చి జూన్ నెల చివరిలోపు మొత్తం పొగాకును కొనుగోలు చేస్తామనిహామీ ఇచ్చి, కొనుగోలు చేయకుండా రైతాంగాన్ని మోసం చేస్తున్నాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇతర జిల్లాల్లో పొగాకు కొనుగోలు కేంద్రాలు పెట్టి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నారని, నంద్యాల జిల్లాలో మాత్రం పొగాకు కొనుగోలు కింద ఏర్పాటు చేయలేదు. అందువల్ల జిల్లా రైతాంగం చాలా ఇబ్బంది పడుతున్నారని, అందుకు మంత్రి గారు వెంటనే జోక్యం చేసుకోవాలని నంద్యాల జిల్లాలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయించి, ప్రభుత్వమే రైతుల వద్ద ఉన్న మొత్తం పొగాకును క్వింటాలుకు 15 వేల రూపాయలు చెల్లించి మొత్తం పొగాకును కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అందుకు రాష్ట్ర న్యాయశాఖ మంత్రి వెంటనే స్పందించి ఆలస్యం చేయకుండా ముఖ్యమంత్రి తో మరియు క్యాబినెట్ సమావేశంలో చర్చించి నంద్యాల జిల్లా పొగాకు రైతాంగానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని, అదేవిధంగా మామిడి పంట వేసి నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## భక్త మహాశయులకు అందరికీ ఆషాడశుద్ధ ఏకాదశి అనగా తొలి ఏకాదశి శుభాకాంక్షలు.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల పట్టణంలోని స్థానిక సంజీవ నగర్ లో ఉన్న శ్రీ కోదండ రామాలయం దేవాలయము నందు తొలి ఏకాదశి పండుగ పూజలు ఘనంగా నిర్వహించారు . అనంతరం ఆషాడమాసం యొక్క విశిష్టత గురించి భక్తులకు క్షుణ?ంగా వివరించారు. ఉత్తరాయణం మరియు దక్షణాయనం తో కూడిన మాసమే ఈ ఆషాడ మాసం అన్నారు.

ఈ ఆషాడ మాసంలో ఎన్నో పవిత్రమైన రోజులు మరియు పండుగలు జరుపుకునే మాసం అని తెలిపారు. ఈ మాసంలోనే తొలి ఏకాదశి పండుగ, పూరి జగన్నాథ రథయాత్ర, బోనాల పండుగ, అమ్మవార్లకి శాకాంబరి అలంకారములు మొదలైనటువంటి అన్నియు ఈ మాసంలోనే జరుపుకొనుచున్నాము అన్నారు. అటువంటి ఈ పవిత్రమైన మాసంలో సంజీవ్ నగర్ రామాలయంలో వెలిసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామివార్లకు ప్రత్యేక అలంకారంతో మీ ముందు సాక్షాత్కారం అయ్యారు, ఈరోజు వేలాది భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకొని, ఈ తొలి ఏకాదశిని పురస్కరించుకొని శ్రీ భగవత్ సేవా సమాజ్ వారు లోక కళ్యాణార్థం స్మార్త పండిట్ శ్రీ యాదవల్లి కార్తికేయశర్మ వారు చేయిస్తున్న సామూహిక ఉచిత సత్యనారాయణ స్వామి వ్రతములో పాల్గొని అన్ని కథలు విని మహా మంగళ హారతులు కనులారా చూసి పాలకవర్గం వారు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ విశేష శ్రీ సత్యనారాయణస్వామి వ్రతములో 100 మందికి పైగా భక్తులు తమ పేర్లను ముందుగా నమోదు చేయించుకొని చక్కగా, అందంగా కలశ స్థాపన, మహా సంకల్పం, నవగ్రహ పూజ, ఇత్యాది అర్చనలతో తాము తెచ్చుకున్న స్వామి వారి ప్రతిమకు పంచామృత అభిషేకం అలంకరణ చేసి, స్వామి వారు చెప్పిన వ్రత విశేషాలు, చెప్పిన కథలు విశ్లేషించిన విధానాన్ని భక్తులు మహానందం పొందారు.



# ఘనముగా మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి.





పల్లె వెలుగు నంద్యాల. స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆమహనీయునికి నంద్యాల బస్టాండ్ దగ్గరలో విక్టోరియా క్లబ్ ఎదురుగా ఉన్న బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారు మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమానికి ఎంత తోడ్పాటుగా ఉంటూ ఉప ప్రధానిగా రక్షణ శాఖ మంత్రిగా భారతదేశానికి ఎన్నో సేవలు అందించిన తొలి తరం దళిత నాయకులు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లో గాని భారతదేశ భవిష్యత్తు గురించి వారి అడుగుజాడల్లో ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ కుమార్తె మీరా కుమారి వారి తండ్రి ఆశయాల కనుగుణంగా లోక్సభ మాజీ స్పీకర్గా తన శక్తి సామర్థ్యాలను ప్రదర్శించి తండ్రికి తగ్గ తనయగా గుర్తింపు తెచ్చుకొని భారతదేశానికి సేవలందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి చింతలయ్య, జిల్లా కోశాధికారి ఎస్ వై డి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు అబ్రహం, జిల్లా మైనార్టీ నాయకులు అహ్మద్, జిల్లా సెక్రెటరీ చాబోలు సలాం , సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓంకారేశ్వరునికి పట్టు వస్త్రాలు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 7: తొలి ఏకాదశి పండుగ సందరాన్నీ పురస్కరించుకొని శనివారం నాడు శివాలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి దేవస్థానం నందు ఏకాదశి సందరరేగా స్వామివారికి ప్రాతః కాలాన స్వామివారికి రుద్రాభిషేకం అమ్మవారికి కుంకుమార్చన తోపాటు ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఓంకార సిద్దేశ్వర స్వామి ఆలయం తో పాటు బండి ఆత్మకూరు కడమల కాలువ కృష? నంది ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించి స్వామి కృపకు పాత్రులయ్యారు.

# విజయవంతంగా రాష్ట్ర స్థాయి సర్వసభ్య సమావేశం

### రాష్ట్రం నలుమూలలనుండి భారీగా తరలివచ్చిన కార్యదర్శులు

### పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి : మంత్రి ఎన్ ఎం డి ఫరుక్

నంద్యాల : ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ సెక్రటరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం రాష్ట్రస్థాయి సర్వసభ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి గౌరవ ఎన్ఎండి.ఫరూక్ గారు న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యల పైన మంత్రి సానుకూలంగా స్పందించారు. భవిష్యత్తులో జరగబోయే క్యాబినెట్ మీటింగ్ లో కానీ, ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి వర్యుల వారి దృష్టికి తెలియజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వి.రవికుమార్, జనరల్ సెక్రెటరీ బెనహర్, ట్రెజరర్ డి శేషన్న మరియు వివిధ జిల్లాల నుంచి కార్యదర్శులు సమావేశానికి హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ సెక్రటరీ అసోసియేషన్ వారు రాష్ట్రంలో ఉన్న ఇతర పంచాయతీ కార్యదర్శుల సంఘాలతో మాట్లాడి త్వరలో జే ఏ సి ఏర్పాటు చేసుకొని పంచాయతీ కార్యర్శుల సమస్యల పైన కార్యచరణ ప్రకటిస్తామని తెలియజేసినారు. ఈ రాష్ట్రస్థాయి సర్వసభ్య సమావేశంలో నంద్యాల జిల్లా పంచాయతీ కార్యదర్శుల నూతన అసోసియేషన్ ఏర్పాటు చేశారు.నంద్యాల జిల్లా కార్యవర్గం వివరాలు:ప్రెసిడెంట్: యశ్వంత్ కుమార్ జనరల్ సెక్రెటరీ: వెంకటేశ్వర్లు ట్రెజరర్: .అంకన్న అసోసియేట్ ప్రెసిడెంట్: జమాలయ్య, వెంకటేశ్వర్లు వైస్ ప్రెసిడెంట్: .అబ్దుల్ సలాం సుంకన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# పెంపుడు జంతువుల యజమానులురేబీస్ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలి.

### పెంపుడు కుక్కలను రేబీస్ వ్యాక్సిన్ వేస్తున్న పశువైద్యాధికారి



దొర్నిపాడు జులై జూలై ఆరు పల్లె వెలుగు న్యూస్ మండల కేంద్రమైన దొర్నిపాడు పశు వైద్య కేంద్రం నందు ఆదివారం పెంపుడు జంతువుల యజమానులు రేబిస్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి చిన్నబాబు సూచనలు ఇచ్చారు ,ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూరేబీస్ వ్యాధిపట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆదివారం జూనోసిస్ డేను పురష్కరించుకోని పెంపుడు జంతువులకు రేబీస్ టీకాలు వేశారు. రేబీస్ సోకిన జంతువుల లాలాజం, వాటి కాటు ద్వారా వ్యాపిస్తుందన్నారు. కుక్కలు, పిల్లులు, గబ్బిలాలు, నక్కలు వంటి జంతువులు రేబిస్ వ్యాధిన పడే అవకాశం ఉందన్నారు. రేబీస్ సోకిన జంతువులు కాటువేసినట్లయితే వెంటనే వైద్యుడిని సంప్రదించి టీకాలు వేయించుకోవడంచాలా ముఖ్యమన్నారు. రేబిస్ సోకిన తర్వాత చికిత్స చేయక పోతే ప్రాణాంతకం కావచ్చున్నారు. కాంతికి తట్టుకోలేక పోవడం, చొంగకార్చడం, నీటికి బయపడటం, పక్షవాతం. జ్వరం, తలనొప్పి, వాంతులు వంటివి లక్షణాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పెంపుడు జంతువుల యజమానులు పాల్గొన్నారు

## ఘనంగా మధ్య సరిగెత్తు మొహరం వేడుకలు



దొర్నిపాడు జులై 6 పల్లె వెలుగు న్యూస్ మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలోని పీర్ల సావిడిలో కొలువుదీరిన దస్తగిరి స్వామి మౌలాలి స్వామి,బారయ్యమామ స్వామి , లమొహరం వేడుకపండుగను మధ్య సరిగెత్తు తో ఆదివారంప్రజలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందరరేగా ముస్లిం ముళ్ళసోదరులు మాట్లాడుతూ మొహరం పండుగ వేడుకలను కులమతాలకు అతీతంగా మా గ్రామంలో ఎన్నో శతాబ్దాలనుండి జరుపుకున్నట్లు వారు తెలిపారు, సోమవారం పగలు సరిగెత్తుతో పీర్ల ఊరేగింపుగుండ ప్రవేశం చేస్తున్నట్లు వారు తెలిపారు సోమవారం సాయంత్రానికి మొహరం వేడుకలు ముగుస్తాయని వారుతెలిపారు

## కామేశ్వరి దేవి అమ్మవారికి వెండి లక్ష్మికాసుల హారం విరాళం.



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన కామేశ్వరీదేవి అమ్మవారికి 23 తులాల వెండి లక్ష్మికాసుల హారం విరాళంగా అందజేశారు. ఆదివారం ప్రొద్దుటూరుకు చెందిన గంగి వెంకట సుబ్బయ్య ,సుబ్బమ్మ దంపతులు 23 తులాల వెండి లక్ష్మికాసుల హారం,రూ.3,500 వేల చీరను దేవస్థానం కార్యాలయంలో అందజేసినట్లు ఆలయ ఏఈవో మధు తెలిపారు.ఈ సందరరేగా ఏఈవో దాతలను అభినందించి, స్వామి వారి ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా వినుకొండ వడ్డెంగుంట గ్రామానికి చెందిన మిలియంపల్లికి సాన్విక గోసంరక్షణ నిధికి రూ.10,116 వేలు అందజేశారని ఏఈవో తెలిపారు.

# మహిళా ఏఎన్ ఎం ల బదలీ.

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 7: సాధారణ బదిలీలలో భాగంగా సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళ ఆరోగ్య కార్యకర్తలను బదిలీ చేస్తూ కర్నూలు డి ఎం అండ్ హెచ్ ఓ ఉత్తరువులను జారీ చేశారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల సచివాలయంలో ఏఎన్ఎం గా పనిచేస్తున్న జీవని రామసుబ్బమ్మ ను నంద్యాల మున్సిపాలిటీకి బదిలీ చేశారు. బండి ఆత్మకూరు టు లో పనిచేస్తున్న దేవమ్మ ను ఈర్నపాడుకు బదిలీ చేశారు. బండి ఆత్మకూరు వన్ లో పనిచేస్తున్న కేతావత్ రమణ బాయ్ ని సింగవరం గ్రామానికి బదిలీ చేశారు. బి కోడూరు లో పనిచేస్తున్న పబ్బతి రానిమ్మను నంద్యాల మున్సిపాలిటీకి పెద్ద కొట్టాలలో పనిచేస్తున్న ఇట్టే జ్యోతిని ఢీకొటు గ్రామానికి పార్నపల్లెలో పనిచేస్తున్న రామసుబ్బమ్మ ను నంద్యాల మున్సిపాలిటీ కి బదిలీ చేస్తూ డి ఎం అండ్ హెచ్ ఓ ఉత్తర్వులను జారీ చేశారు.

# రైతులకు అందుబాటులో యూరియా

### మండల వ్యవసాయ అధికారి బి.వి.జి.సుధాకర్.

**ఆదోని పల్లె వెలుగు జూలై 6** ఆదోని మండలంలో ప్రస్తుతం యూరియ ఎరువుల కొరత లేదు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు వ్యవసాయ అధికారి తెలిపారు.డిమాండ్ మేరకు విడతల వారీగా ఎరువులు సకాలంలో సరఫరా చేయబడుతున్నాయి. డీ సీ ఎం ఎస్ గోదాములో 15 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది. అలాగే ప్రైవేట్ డీలర్ల వద్ద 620 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. రేపటి నుండి డీసీఎంఎస్, వ్యవసాయ సహకార సంఘాలు (సొసైటీలు), రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు సుమారు 200 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంటుందని అన్నారు.కావున, రైతులు అవసరానికి అనుగుణంగా యూరియాను దశలవారీగా కొనుగోలు చేయాలని, సీజన్ మొత్తానికి అవసరమైన మొత్తం ఎరువును ఒకేసారి కొనుగోలు చేయవద్దని వ్యవసాయ అధికారి తెలిపారు.ఎరువుల సరఫరాలో క ృత్రిమ కొరత స ృష్టించిన డీలర్లపై, వేరే ఉత్పత్తులను కలిపి అమ్మిన వారికి ఎమ్మార్పీ కన్నా అధిక ధరకు విక్రయించిన వారికి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి అన్నారు.




# మహిళల ఆత్మగౌరవం కాపాడతాం





### 15 లక్షల నిధులతో మరుగుదొడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ.
### ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి.

**ఆదోని పల్లె వెలుగు జూలై 6** ఆదోని పట్టణంలోని అమరావతి నగర్ లో మరుగుదొడ్ల నిర్మాణం కోసం జరిగిన భూమి పూజ కార్యక్రమం లో ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి మాట్లాడుతూ మహిళలు వ్యక్తిగత మరుగుదొడ్లు లేక బహిరూమికి వెళ్లాలంటే బయటికి వెళ్లే పరిస్థితి నుంచి వాళ్ల ఆత్మగౌరవం కాపాడాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం మరుగుదొడ్లు నిర్మించాలని ఉద్దేశంతో అమరావతి నగర్ లో మహిళల కోసం ఏర్పాటు చేస్తున్న మరుగుదొడ్ల నిర్మాణం కోసం 15 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నామని, దీనితోపాటు ఇంకా పట్టణంలో ఆరు చోట్ల ఇలాంటి మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వఛ్ఛభారత్ పథకం పేరుతో మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతుందని, ఆదోని పట్టణంతో పాటు అనేక గ్రామాల్లో కూడా ఈ పథకాన్ని అమలు చేసి మహిళలు ఎక్కడైతే ఇలాంటి సమస్య ఎదుర్కొంటున్నారో ప్రతిచోట మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతామని అలాగే ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేసుకుంటే కేంద్ర ప్రభుత్వం వారికి నేరుగా 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తుందని ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శ్రీశైలంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ జన్మదిన వేడుకలు ఘనంగా...



**శ్రీశైలం ప్రతినిధి:: జులై 06 (పల్లె వెలుగు)** జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు గౌరవ పూజ్యులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ భారతదేశ సనాతన ధర్మం పట్ల అవగాహనతో జనసంఘ్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగింది. భారతదేశ విధి విధానములు, జమ్ము కాశ్మీర్, అఖండ భారత్ పోరాటం మొదలుపెట్టాడు, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వము శ్యాం ప్రసాద్ ముఖర్జీని అరెస్టు చేసి జైల్లో పెట్టి అంతమందించడం జరిగింది. తదుపరి సంఘ్ పార్టీ మరి కొంతమంది పెద్దలు, భారతీయ జనతా పార్టీగా నామకరణం చేయడం జరిగింది. తదుపరి శ్రీ శ్యాం ప్రసాద్ ముఖర్జీ సూచనల మేరకు భారతీయ జనతా పార్టీ గత ప్రధాని కీర్తిశేషులు అటల్ బిహారి వాజ్పేయి మరియు ప్రస్తుత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జీ ప్రస్తుతం అమలు చేస్తున్న పూర్తి కార్యక్రమాలు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను అమలు చేస్తూ, ఆయన సూచనలను పాటిస్తూ, ఈనాడు భారతీయ జనతా పార్టీ భారతదేశానికి ప్రపంచంలోనే ప్రధాన విశ్వ గురువుగా నిర్మాణం చేస్తూ, ముందుకు సాగుతున్నారని.., అఖండ భారత్ నిర్మాణం వరకు, ఈ సంకల్పం నెరవేర్చే వరకు భారతీయ జనతా పార్టీ అంచలంచలుగా పూర్తి భారత దేశంలోని అన్ని స్థానాలను గెలుపు పూర్తి చేస్తుందని ఈనాడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జన్మదినం శుభ సందర్భంగా, శ్రీశైలం మహా క్షేత్రంలోని సనారీ విశ్వేశ్వర స్వామి అన్నపూరా?దేవి గృహస్థ ఆశ్రమంలో ఆదివారం సాయంత్రం 5:30 సమయంలో, శ్రీ శ్యాంప్రసాద్ ముఖర్జీ జన్మదిన కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక సంఘ పెద్దలు, పార్టీ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు స్థానికులు పాల్గొనడం జరిగింది. అంతిరెడ్డి అరవింద రెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం నంద్యాల జిల్లా. 8686596596

## శ్రీశైల జలాశయానికి కొనసాగుతున్న వరద



**పల్లె వెలుగు శైలం ప్రాజెక్ట్....** శ్రీశైలం జలాశయంకి భారీగా కొనసాగుతున్న వరద .ఎగువ పరివాహక ప్రాంతాలు అయినటువంటి జూరాల నుండి 1,76,434 మరియు సుంకేసుల నుండి 67,218 క్యూసెక్కుల వరద నీరు.శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. జలాశయానికి ప్రస్తుతం ఇన్ ఫ్లో 1.86,212 ఉండగా అవుట్ ఫ్లో 67,740 ఎడమ కుడి జల విద్యుత్ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగిస్తున్నారు.అయితే శ్రీశైలం జలాశయం పూర్తిస్దాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 879.30 అడుగులగా ఉంది అలానే జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుతం 184.2774 టీఎంసీలుగా ఉంది.

## భక్తిశ్రద్ధలతో ఆలయ శుద్ధి.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో విశేష ద్రవ్యాలతో మూలికలతో కూడిన జలాలతో ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని భక్తులు, ఆలయ అధికారులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆదివారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గరాలేయాలు, గోపురాలు, ఆలయ మండపాలు, ధ్వజస్తంభాన్ని, నీళ్లతో కడుగుతూ, ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వేద పండితులు వేదమంత్రాలతో ఈ కార్యక్రమాన్ని పూజా కార్యక్రమాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు, ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ మల్లయ్య, ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.



## మహానంది క్షేత్రంలో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో తొలి ఏకాదశి పర్వదిన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆదివారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని, వేద పండితులు రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మ, శాంతరాం భట్ వేదమంత్రాలతో ఆలయ ప్రధాన అర్చకులు అర్జున శర్మ, ఏఈఓ మధులచే విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవమూర్తులకు తిరుమంజన సేవా కార్యక్రమాన్ని నిర్వహించి, మూలవిరాట్లు అయిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వార్లకు అభిషేక అర్చన పూజలు నిర్వహించారు. కేవలం పండ్లను మాత్రమే నైవేద్యంగా సమర్పించారు.అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

# కృష్ణ జింక మృతి.



**రుద్రవరం. పల్లె వెలుగు :** రుద్రవరం అటవీ రేంజ్ పరిధిలోని బత్తలూరు సమీపంలో మగ క ృష? జింక మ ృతి చెందినట్లు ఇంచార్జ్ రేంజ్ అధికారి ముత్తుజా తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ బత్తలూరు గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామ సమీపంలో మగ క ృష? జింక చనిపోయినది అని సమాచారం అందించారన్నారు. దీంతో సిబ్బందిని ఆ ప్రాంతానికి పంపి మ ృతి చెందిన క ృష? జింక మ ృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఎర్రగుడి దిన్నె పశు వైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్ చేత పోస్టుమార్టం నిర్వహించి నట్లు ఆయన తెలిపారు. క ృష? జింకను గ్రామ సమీపంలో వీధి కుక్కలు వెంబడించడం వల్ల షాక్ కి గురై చనిపోయినదని పశు వైద్యాధికారి నిర్ధారించారన్నారు. అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు క ృష? జింక కలేబరాన్ని బూడిద అయ్యే వరకు దహనం చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో రుద్రవరం డాగ్ స్క్వాడ్ సెక్షన్ ఆఫీసర్ మాబుఖాన్, రుద్రవరం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సురేంద్ర గౌడ్ పాల్గొన్నారు.



### పిచ్చికుక్క కాటు ప్రమాదకరమైనది.... డా. మనోరంజన్ ప్రతాప్.




**రుద్రవరం. పల్లె వెలుగు :** పిచ్చికుక్క కాటు ప్రమాదకరమైనదని పశు వైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్ తెలిపారు. ఆదివారం వరల్డ్ జూనోసిస్ డే నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక పశువైద్యశాలలో కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు. ప్రపంచంలో పిచ్చికుక్క కాటు వల్ల ఏడాదికి 30 వేల మంది చనిపోతున్నారన్నారు. ఈ మరణాలను అరికట్టేందుకు ప్రపంచవ్యాప్తంగా జూలై 6న కుక్కలకు టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా మండలంలో 250 కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేయడం జరిగిందన్నారు. పిచ్చికుక్క మనుషులను, పశువులను కాటు వేయడం వల్ల ఈ వ్యాధి వస్తుందన్నారు. వ్యాధి లక్షణాలు బయటపడినట్లయితే మరణం సంభవిస్తుందన్నారు. అందువల్ల కుక్కలు కరిచిన వెంటనే టీకాలువేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రశాంతంగా ముగిసిన మొహర్రం వేడుకలు....ఎస్సై మహమ్మద్ రఫీ.

**రుద్రవరం. పల్లె వెలుగు :** రుద్రవరం మండలంలో మొహర్రం పండుగ సందర్భంగా నిర్వహించిన పెద్ద సరిగేతు, పీర్ల ఊరేగింపు కార్యక్రమాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిసినట్లు ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని కోటకొండ, ఎల్లావత్తుల, శ్రీరంగాపురం, బి.నాగిరెడ్డిపల్లె, ఆలమూరు, చిత్రేనిపల్లె, నరసాపురం, ఆర్ నాగులవరం , నల్లవాగుపల్లె, గ్రామాలలో ఊరేగింపు రూట్లలో పోలీసు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు శాంతియుతంగా పండుగను జరుపుకోవడానికి సహకరించారని తెలిపారు. ఎక్కడా కూడా డీజేలకు అనుమతి ఇవ్వలేదని, గుండం రోజున ప్రజలు జాగ్రత్తలు పాటించి వేడుకల్లో పాల్గొనాలని సూచించారు. మరి కొన్ని గ్రామాల్లో సోమవారం జరిగే ఊరేగింపు కార్యక్రమాల్లో కూడా డీజేలు పెట్టకుండా, గుండం దగ్గర జాగ్రత్తలు పాటిస్తూ మొహరం వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై సూచించారు.



# నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి.





## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవ ృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వ ృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## ఇంటింటికీ చంద్రన్న సంక్షేమం నంద్యాల నుండి సుపరిపాలనకు తొలి అడుగు, ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగుతున్న టీడీపీ ప్రభుత్వం



### - ఎన్ఎండి ఫిరోజ్, టిడిపి ప్రధాన కార్యదర్శి .

పల్లె వెలుగు నంద్యాల. సుపరిపాలనలో తొలిఅడుగు – ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఈ రోజు నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ అర్చ్ నుండి కార్యక్రమాన్ని ప్రారంభించి ఎన్ఎండి ఫిరోజ్ ఇంటింటికి తిరిగి ఈ సంవత్సర కాలంలో ప్రభుత్వం చేసిన అభివ ృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందజేసి వారి వద్ద నుండి సలహాలు సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ సుపరిపాలనలో తొలిఅడుగు – ఇంటింటికి టీడీపీ" అనే కార్యక్రమం ద్వారా నంద్యాల ప్రజలతో నేరుగా కలుసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివ ృద్ధిని తెలియజేయడం జరిగిందన్నారు. చంద్రన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అదుతేంగా చేరువయ్యాయని ఇచ్చిన హామీను సమర్థవంతంగా అమలు చేస్తున్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి వార్డు ప్రజలు తమ పూర్తి మద్దతు అందించి ధన్యవాదాలు తెలియజేస్తున్నారన్నారు. గతంలో నంద్యాల ప్రజలకు ఎదురైన సమస్యలు ఇప్పుడిప్పుడే పరిష్కారమవుతున్నాయని, చంద్రన్న ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం క ృషి చేస్తుందన్న నమ్మకం ప్రతి కుటుంబంలో కనిపిస్తోందని కూటమి ప్రభుత్వాన్ని మరియు రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని ఆదరిస్తున్న ప్రజలందరికి క ృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో 13వ వార్డు టిడిపి టిడిపి ఇంచార్జ్ మధు సాయి, క్లస్టర్ ఇంచార్జ్ లు కామిని మల్లికార్జున , మల్లెల భాస్కర్ , మాజీ కౌన్సిలర్ క ృపాకర్ టిడిపి నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి





### భారతదేశమంతా ఒక్కటిగా ఉండాలని ఉద్యమించిన నాయకుడు. జమ్ము కాశ్మీర్ భారతదేశంలోనే అంతరాగం చేయాలని ఉద్యమించిన నాయకుడు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ.

ఆదోని పల్లె వెలుగు జూలై 6 ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు ఉండకూడదని కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారతదేశమంతా ఒక్కటిగా ఉండాలని ఉద్యమించిన నాయకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పివి పార్థసారథి కొనియాడారు.ఈరోజు ఆదోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ స్వాతంత్రం అనంతరం దేశంలో నెలకొన్న సమస్యల్లో భాగంగా నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న దుశ్చర్యలో భాగంగా జమ్ము కాశ్మీర్ ను భారతదేశంలో అంతరాగేం కాకుండా కేవలం ఒక పర్యాటరంగంగా ఉండాలని దానికి భారత దేశ రాజ్యాంగం వర్తించదని దానికోసం ఆర్టికల్ 370 ని ఏర్పాటుచేసి తీసుకున్న నిర?యాలు సరైనవి కావని ఆనాటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ తీసుకున్న దేశ వ్యతిరేక విధానాలను ప్రశ్నించిన నాయకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దేశహితం కోసం భారతీయ జన సంఘ్ ను ఏర్పాటుచేసి ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన నాయకుడు అలాగే కాశ్మీర్ ను దేశంలో అంతరాగేం చేయాలని కాశ్మీర్లోనే నిరాహార దీక్ష చేస్తానంటూ వెళ్లిన ముఖర్జీ ని ప్రభుత్వం అరెస్టు చేసి వారి మరణానికి కారణమైనది. దేశం కోసం ప్రాణాల సైతం లెక్కచేయకుండా దేశం కోసం పోరాడిన గొప్ప రాజకీయవేత్త వారు చేసిన ఆలోచనలనే ఈరోజు భారతీయ జనతా పార్టీకి సిద్ధాంతంగా దేశంలో ముందుకెళు తున్నామని వారి ఆశయాలు కొనసాగించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కంకణబద్ధులై దేశం ఆర్థికంగా సామాజికంగా అభివ ృద్ధిలో తీసుకు వెళ్తున్నామని అన్నారు.

## జయశంకర్ వర్సిటీలో చెట్ల తొలగింపుపై దుమారం.. క్లారిటీ ఇచ్చిన అధికారులు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న కార్యక్రమానికి కొద్ది గంటల ముందు హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో చెట్లను నరికివేయడం తీవ్ర వివాదానికి దారితీసింది. వన మహోత్సవం కోసం కొత్త మొక్కలు నాటడానికి ఉన్న చెట్లను కూల్చివేయడమేమిటని విద్యార్థులు ప్రశ్నించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దుమారం రేగింది. అయితే, ఈ ఆరోపణలపై యూనివర్సిటీ అధికారులు స్పష్టతనిచ్చారు. శనివారం రాత్రి భారీ యంత్రాలతో క్యాంపస్‌లోని చెట్లను తొలగించడంపై కొందరు విద్యార్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సోమవారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా వన మహోత్సవం జరగనుండగా, ఇలా చెట్లను కూల్చివేయడం సరికాదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జనయ్య, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవమని కొట్టిపారేశారు. పర్యావరణానికి హాని కలిగించే చెట్లను మాత్రమే తొలగిస్తున్నామని ఆయన వివరించారు. క్యాంపస్‌లోని 150 ఎకరాల్లో ఉన్న సుబాబుల్, యూకలిప్టస్ చెట్లు భూగర్భజలాలను విపరీతంగా తగ్గించి, నేల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని వీసీ తెలిపారు. నిపుణుల సూచన మేరకే ఈ చెట్లను తొలగించే ప్రక్రియను గత నెల రోజులుగా చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ చెట్లను తొలగించడానికి మే నెలలోనే ఐటీసీ సంస్థకు అధికారికంగా వేలంలో అప్పగించినట్లు ఆయన వెల్లడించారు.

## పొన్నకల్ గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే



గూడూరు పల్లె వెలుగు జూలై 5 కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు ఆదివారం గూడూరు మండలం పొన్నకల్ గ్రామంలో మండల కన్వీనర్ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు సంక్షేమ పథకాలు అమలవుతున్న తీరును ఇంటింట తిరుగుతూ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తెలుసుకున్నారు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించి సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు పొన్నకల్లు గ్రామంలో తల్లికి వందనం పథకం కింద ఒకే కుటుంబంలో ఆరుగురికి మరొక కుటుంబంలో ముగ్గురికి తల్లికి వందనం పథకం అందినందుకు పొన్నకల్లు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ద్వారా సీఎం చంద్రబాబు నాయుడుకి క ృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## దానాలలో కెల్లా రక్తదానం గొప్పది: డీఎస్పీకే ప్రమోద్



ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 6 పల్లె వెలుగు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ పిలుపునిచ్చారు. ఆళ్లగడ్డ బ్లడ్ డోనర్స్ టీమ్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా నంద్యాల బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని డీఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల సేమియా, చిన్నపిల్లలు గర్భిణీ స్త్రీల కోసం రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో డీఎస్పీ కే ప్రమోద్ ను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పట్టణ ఎస్ఐ నగిన కార్యక్రమంలో పాల్గొని రక్తదాతలను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులను ఎస్సై అభినందించారు .అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు హుస్సేన్ సభ్యులు ఎస్సై నగీనాను శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో బ్లడ్ డోనర్స్ అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్, ప్రజ్ఞా డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ శివరామిరెడ్డినంద్యాల బ్లడ్ సెంటర్ మేనేజర్ బ్లడ్ అచ్చు,ఉపాధ్యక్షుడు చంటి, సెక్రెటరీ శివ ట్రెజరీ హరీశ్ సుబ్బారెడ్డి దూదేకుల బాబు సభ్యులు ఇమ్రాన్, నజీర్, బబ్లూ పాల్గొన్నారు



## 5వ రోజు సూపర్ పాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించిన మండల కన్వీనర్



సి బెళగల్ పల్లె వెలుగు జూలై 5 తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు మరియు కెడీసీసీ చేర్మెన్ డి విష?వర్ధన్ రెడ్డి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో 5వ రోజు సి బెళగల్ మండలం పోలకల్ గ్రామం నందు బూత్ నెంబర్ ,141,142 లో బెళగల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ మన ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు ప్రతినెల ఒకటో తేదీన్నే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ అదేవిధంగా దీపం పథకం కింద అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏడాదికి మూడు గ్యాస్ ఉచిత సిలిండర్లను ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా తల్లికి వందనం పథకం ద్వారా ఓకే ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ప్రతి ఒక్క తల్లి అకౌంట్లో 15 వేల రూపాయల చొప్పున నలుగురికి మరియు డయాలసిస్ పేషెంట్ కు ఒక నెలకు 10000/- జమ చేయడం జరిగిందిని కాలనీ వాసులు చెబుతూ చంద్రబాబు పై హర్షం వక్తం చేసారు. కార్యక్రమం లో మండల కన్వీనర్ బి యం చంద్రశేఖర్ సొసైటీ చైర్మన్ చిన్న తిమ్మప్ప, పోలకల్ అమర్, దాసు ఏసన్న, ఇశ్రాయాలు. ఎంపీటీసీ బాబు రావు. ఎంపీటీసీ నాగరాజు, చిన్నరాజు, పెద్దతిమ్మన్నా.మరియు బూత్ కన్వీనర్లు,బూత్ ఇంచార్జీలు,గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## పిల్లవాడ్ని కొట్టాడని... టీచర్ పై దాడిచేసిన తల్లిదండ్రులు!

బిహార్‌లోని గయా జిల్లాలో ఒక పాఠశాల ప్రాంగణంలోనే దారుణ ఘటన చోటుచేసుకుంది. తమ కుమారుడిని కొట్టాడన్న ఆగ్రహంతో ఓ విద్యార్థి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాఠశాలలోకి చొరబడి ఉపాధ్యాయుడిపై విచక్షణా రహితంగా దాడి చేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే, పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు గొడవపడుతుండగా, రాకేశ్ రంజన్ శ్రీవాస్తవ అనే ఉపాధ్యాయుడు వారిని వారించి చెంపదెబ్బ కొట్టారు.

## ఆషాఢశుద్ధ తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ కోదండ రామస్వామి ఆవరణంలోని శ్రీ భగవత్ సేవా సమాజ్ వారి ఆధ్వర్యంలో "ఆషాఢశుద్ధ తొలి ఏకాదశి" వేడుకలు ఘనంగా....



నంద్యాల (ప్రతినిధి:: జులై 06 (పల్లె వెలుగు) స్థానిక నంద్యాల పట్టణంలోని శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం ఆవరణంలో ఆషాఢశుద్ధ తొలిఏకాదశిని పురస్కరించుకొని ఆదివారం శ్రీ భగవత్ సమాజ్ వారి ఆధ్వర్యంలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఘనంగా పూజలు నిర్వహించి వేలాదిమంది భక్తులు దర్శించుకోవడం జరిగింది. ముందుగా ఆషాడమాసం యొక్క విశిష్టత మనమందరము తెలుసుకోవాలి. ఉత్తరాయణం మరియు దక్షణాయనం తో కూడిన మాసమే ఈ ఆషాడ మాసం. ఈ ఆషాడ మాసంలో ఎన్నో పవిత్రమైన రోజులు మరియు పండుగలు జరుపుకునే మాసం. ఈ మాసంలోనే తొలి ఏకాదశి పండుగ, పూరి జగన్నాథ రథయాత్ర, బోనాల పండుగ, అమ్మవార్లకి శాకాంబరి అలంకారములు మొదలైనటువంటి అన్నియు ఈ మాసంలోనే జరుపుకొనుచున్నాము. అటువంటి ఈ పవిత్రమైన మాసంలో సంజీవ్ నగర్ రామాలయంలో వెలిసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామివార్లకు ప్రత్యేక అలంకారంతో మీ ముందు సాక్షాత్కారం అయ్యారు, ఈరోజు వేలాది భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకొని..ఈ తొలి ఏకాదశిని పురస్కరించుకొని శ్రీ భగవత్ సేవా సమాజ్ వారు లోక కళ్యాణార్థం స్మార్త పండిట్ శ్రీ యాదవల్లి కార్తికేయశర్మ వారు చేయిస్తున్న సామూహిక ఉచిత సత్యనారాయణ స్వామి వ్రతములో పాల్గొని అన్ని కథలు



విని మహా మంగళ హారతులు కనులారా చూసి పాలకవర్గం వారు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలు స్వీకరించారు..ఈ విశేష శ్రీ సత్యనారాయణస్వామి వ్రతములో 100 మందికి పైగా భక్తులు తమ పేర్లను ముందుగా నమోదు చేయించుకొని చక్కగా, అందంగా కలశ స్థాపన, మహా సంకల్పం, నవగ్రహ పూజ, ఇత్యాది అర్చనలతో తాము తెచ్చుకున్న స్వామి వారి ప్రతిమకు పంచామృత అభిషేకం అలంకరణ చేసి, స్వామి వారు చెప్పిన వ్రత విశేషాలు, చెప్పిన కథలు విశ్లేషించిన విధానాన్ని భక్తులు మహానందం పొందారు..

# రైతే నా దైవం అధిక దిగుబడును మా లక్ష్యం

### జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ కె, కిరణ్ కుమార్

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 6 పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, ఎమ్మిగనూరు మండలంలోని కలగట్ల, నాగలాపురం గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీా%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీా%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో



టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన %+వీ% శ్రీనివాస రెడ్డి,మరియు %ూవీ% లింగన్న, %ూా% శేఖర్ %ఖ% కిరణ్ రైతులు పాల్గొన్నారు.

# కుట్రదారులు టీడీపీకి అవసరం లేదు







### సినిమా థియేటర్లో పనిచేసే మధుబాబుకు కౌన్సిలర్ గా చేసింది ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

### ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయి, అర్హత మధుబాబు, మల్లికార్జునకు లేదు

### ఎన్నికల సమయంలో వైసీపీతో జతకట్టింది మీరు కాదా

### ఏడాది క్రితం నుండే వారు టీడీపీకి ఎటువంటి సంబంధం లేదు

### పట్టణ టీడీపీ నాయకులు

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 6 తెలుగుదేశం పార్టీ పేరు చెప్పుకొని డబ్బులు ఎగ్గొట్టి, ఒంటికి బట్టలు వేసుకొని కుట్టుకు డబ్బులు ఇవ్వకుండా, పంచాయతీలు చేస్తానని వెల్డిండ్ పని చేసే వ్యక్తి నుండి డబ్బులు వసూలు చేసి, చంద్రన్న భీమా డబ్బులు డ్రా చేసుకొని కాలం గడిపే మాజీ కౌన్సిలర్ మధుబాబు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత నీకు లేదు. ఎన్నికల సమయంలో వైసీపీతో జతకట్టి తెలుగుదేశం పార్టీకి కుట్రదారులగా వ్యవహరించిన మాజీ కౌన్సిలర్ మధుబాబు, మల్లికార్జునలు టీడీపీకి అవసరం లేదని, గత ఏడాది నుండే వారు టిడిపికి ఎటువంటి సంబంధం లేదని అది వారు గుర్తుంచుకోవాలని టీడీపీ పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, నాయకులు నరసింహ దామా, రంగస్వామి గౌడ్, కలీముల్లా, బందే నవాజ్, అంబేద్కర్, విజయలక్ష్మి, వీరేంద్రలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో వారు మాజీ కౌన్సిలర్ మధుబాబు, లక్ష్మీదేవి, ఆయన కుమారుడు మల్లికార్జున రాజీనామాలపై వారు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకి రాజీనామా చేసిన వ్యక్తులు రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తులు, వార్డు ప్రజలకు తెలియని వ్యక్తులను 2014లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు కౌన్సిలర్ గా చేశారన్నారు. 2021లో కూడా వారికి రెండోసారి కౌన్సిలర్ టికెట్ ఇచ్చారని, ప్రేమ అభిమానం గౌరవం లేకనే రెండుసార్లు కౌన్సిలర్ టికెట్ ఇస్తారా దీనికి సమాధానం చెప్పాలన్నారు. ప్రజాసేవ చేసే వ్యక్తులను పార్టీలోకి తీసుకుంటాం. రాక్షస పాలన నుంచి కూటమి ప్రభుత్వం అధికారంలోకి తీసుకొచ్చేందుకు రాష్ట్రంలో ఉన్న ప్రతి కార్యకర్త నాయకులు అహర్నిశలు కష్టపడ్డారన్నారు. 2024 ఎన్నికల సమయంలో ప్రతి కార్యకర్త నాయకులు విస్తృతంగా ప్రచారం చేస్తుంటే మధుబాబు, మల్లికార్జున మీ ఫోన్లు ఎందుకు స్విచ్ ఆఫ్ చేసుకుని పెట్టుకున్నారని సమాధానం చెప్పాలన్నారు. మీ వార్డులకు వస్తే అందుబాటులో లేరని, 2022 నాటినుండి గ్రూప్ రాజకీయాలు ప్రారంభించి టీడీపీలో మంచి వాతావరణాన్ని చెడుగట్టే ప్రయత్నం చేసింది మీరు కాదా అంటూ ప్రశ్నించారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయి మీకు లేదని టీడీపీ నాయకులు సహించేది లేదన్నారు. వైసిపితో జతకట్టి పార్టీ వ్యవహారాలంతా లీకులు ఇచ్చింది మీరు కాదా అంటూ ప్రశ్నించారు. టిడిపి పార్టీ ఓ ఫ్యాక్టరీ లాంటిదని పదిమంది పోతారు 100 మంది వస్తారన్నారు. పార్టీకి కుట్రలు చేసే వ్యక్తులు ఏ పార్టీలో సరిగ్గా ఉండలేరన్నారు. అనంతరం టీడీపీ మాజీ కౌన్సిలర్లు, నాయకులు మాట్లాడుతూ సినిమా థియేటర్లో పనిచేసే వ్యక్తిని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గుర్తించి కౌన్సిలర్ గా చేసి పైకి తీసుకొచ్చారని అటువంటివారు ఎమ్మెల్యే గురించి మాట్లాడే అర్హత మీకు లేదన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి నియోజకవర్గ అభివ ృద్ధి కొరకు అమరావతికి వెళ్లే సమయంలో కార్యకర్తలకు, ప్రజలకు పనులు కావడానికి ఇక్కడ ఉండే ప్రముఖ వ్యక్తులకు ఎమ్మెల్యే బీవీ ఆదేశాలతో పని చేస్తా ఉంటే వారిమీద కూడా బురద జల్లడం సరికాదన్నారు. మధుబాబు చేసిన మోసాలు, చేసిన వ్యవహారాలంతా బయట పెడతామన్నారు. మధుబాబు భాదితులకు టీడీపీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.









# ఏడాది పాలనలో ప్రజలు సంతోషం

### ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి..



మహానంది, పల్లె వెలుగు కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మహానంది మండలం తమ్మడపల్లె గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా ఎమ్మెల్యే ను నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించి, సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వెంట కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, తెదేపా నాయకులు నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, బుడ్డారెడ్డి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ అస్లాం భాష, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక

### పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఆధ్వర్యంలో బాబూ జగజ్జీవన్ రామ్ వర్ధంతి

### బాబూ జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 6 బుట్టా రేణుక మాట్లాడుతూ బాబూ జగజ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి తరానికి ప్రేరణగా నిలుస్తుంది. ఈ వర్ధంతి సందర్భంగా ఆయనకు మనఃపూర్వక నివాళి అర్పిస్తూ, ఆయన ఆదర్శాల బాటలో ముందుకు సాగుదాం అని అన్నారు ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప,రాష్ట్ర బీసీ సంయుక్త కార్యదర్శి ముగతి వీరుపాక్షి రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కే సునీల్ కుమార్,పార్టీ నాయకులు పాల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు,బజార్ రెడ్డి, ముస్లిం మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్, కౌన్సిలర్ కేశవరెడ్డి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి వడ్డే వీరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి గౌరువ మహబూబ్ బాషా, పల్లవి రాజశేఖర్,వడ్డే నాగరాజు, గౌస్,నబి, మంజునాథ్, కోటేకల్ గడ్డం తాయన్న, మాస్ మాన్ దొడ్డి రాము, టీఎస్ కోలూరు బడేషా, చంద్రశేఖర్,అభిమానులు ,తదితరులు పాల్గొన్నారు

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

### సంపూర్ణ మద్దతు ఏఐకేఎస్





ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 6 కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతంగా హక్కుల సాధనకై, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం,కార్మికుల హక్కుల సాధన కోసం ఈనెల 9న దేశవ్యాప్త సా ర్వత్రిక సమ్మె కు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్) సంపూర? మద్దతు తెలుపుతుందని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి కేసు జబ్బర్ తెలిపారు. అనంతరం ఆదివారం రోజున సిపిఐ కార్యాలయంలో ఏపీ రైతు సంఘం ముఖ్యుల నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వారు పాల్గొని పంపన్న గౌడ్, కే సి జబ్బర్ మాట్లాడుతూ మాట్లాడుతూ మోడీ ప్రభు త్వం గత పదకొండు సంవత్సరాలుగా కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించిందని, ఢిల్లీ నగరంలో రైతులు మద్దతు ధర చట్టం కోసం 13 మాసాలుగా రైతులకు ఆందోళన చేస్తే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి హామీ ఇచ్చి రైతులను మోసం చేసిందని వారు గుర్తు చేశారు. కార్మికులు అనేక దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి,నాలుగు కోడ్ లను ఏర్పాటు చేసి కార్మిక వర్గానికి తీరని ద్రోహం చేస్తున్నారని,మోడీ పాలనను గమనిస్తే పూర్తిగా పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు అనుకూలమైన విధానాలను రూపొందిస్తున్నాడని విమర్శించారు. కార్మికుల హక్కుల సాధన కోసం, రైతుల సం క్షేమం కోసం, అన్ని వర్గాల ప్రజల అభివ ృద్ధి కోసం, మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాల ని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా అన్ని జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక స మ్మెను ఈ నెల 9న జయప్రదం చేయాలని, సంఘటిత,అసంఘటిత రంగ కార్మికులతో, రైతులు కూడా పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ యాదవ్,

### బుట్టా రేణుక కి, బుట్టా శివ నీలకంఠ కి ధన్యవాదాలు తెలియజేసిన 22 బి.సి కుల సంఘాల నాయకులు






ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 6 ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ పార్లమెంట్ సభ్యురాలు,ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక కి మరియు పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ కి ఎమ్మిగనూరు 22 బి.సి కుల సంఘాల నాయకులు శాలువ కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు 22 బిసి కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ పట్టణంలో హిందూ స్మశాన వాటికలో కబ్జా చేసిన స్థలాన్ని బుట్టా రేణుక బుట్టా శివ నీలకంఠ ప్రత్యక్షంగా పరిశీలించి కబ్జాకు గురైన స్థలాన్ని ప్రత్యేక శ్రద్ధ చూపించి మున్సిపల్ కౌన్సిల్లో రద్దుపరిచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బుట్టా రేణుక మాట్లాడుతూ 22 కులాల హిందూ స్మశాన వాటిక కబ్జా కాబడిన స్థలం కౌన్సిల్లో రద్దు పరిచినందుకు చాలా సంతోషంగా ఉందని, ఎమ్మిగనూరు నియోజవర్గ అభివ ృద్ధికి మేము ఎల్లవేళలా ప్రతిపక్షం సహకరిస్తుందని, అధికారపక్షం హిందూ స్మశాన వాటికకు సహకరించాలని,లేనిపక్షంలో మేము ఎల్లవేళలా సహకరిస్తామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కామార్తి నాగేశప్ప, రాష్ట్ర బీసీ సంయుక్త కార్యదర్శి ముగతి వీరుపాక్షి రెడ్డి రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి కే సునీల్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు,జిల్లా బిసి సెల్ కార్యదర్శి వడ్డే వీరేష్, 15వార్డు ఇంచార్జ్ ఫయాజ్ 22 బి.సి కుల సంఘాల నాయకులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# రైతు భూమిలోకి కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యం..

**పల్లె వెలుగు న్యూస్:** ఓ కాంగ్రెస్ ఎంపీ పిఏ అంటూ భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమంగా భూమి కబ్జాకు ప్రయత్నం వారికి వత్తాసు పలుకుతున్న కాంగ్రెస్ ఊరుకొండ మండల పార్టీ అధ్యక్షుడు ధరణి ఆసరా చేసుకుని డాక్యుమెంట్స్ సృష్టించుకొని భూమి కబ్జాలోకి వస్తున్న ఓ కాంగ్రెస్ %వీ్రూూ%, ఊర్కొండ కాంగ్రెస్ అద్యక్షుడు నేను అనగా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామ నివాసి అయిన కాయితి శేఖర్ రెడ్డి అనే రైతును నేను, నా సొంత భూమిలోకి దౌర్జన్యంగా ప్రవేశించి భూమి కబ్జా చేసే ప్రయత్నం చేస్తుండడం పట్ల మండల ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆగడాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత నాపై ఉందని ఇక్కడ నేను సోషల్ మీడియా ద్వారా తెలియజేస్తున్నాను. ఊరుకొండ పేట శివారులోని పబ్బతి అంజనేయ స్వామి ఆలయం సమీపంలో మెయిన్ రోడ్డు లో ఉన్న నా కోళ్ల ఫారాల భూమి రెండు కోర్టుల పరిధిలో ఉంది. కోర్టుల పరిధిలో ఉన్న నా స్వాధీనంలో ఉంది. కోర్టుల తీర్పు ఎవరికి అనుకూలంగా వస్తే వారు ఆ భూమిలోకి వెళ్లాలి. అధికారము ఉంది కదా అని ఊరుకొండ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, ఓ కాంగ్రెస్ ఎంపీ పిఏని అని ప్రజలకు భయభ్రాంతులకు గురి చేయడంతో పాటు నా భూమిలో తన అనుచర గణాన్ని తీసుకొని అక్రమంగా ప్రవేశించి నా స్వాధీనంలో ఉన్న భూమిలో పత్తి చేనుతోపాటు చెట్లను తొలగించారు. పోలీసులకు సమాచారం ఇస్తే అధికార పార్టీ ఎంపీ పిఏ కు భయపడి వారు పట్టించుకోవడం లేదు. మూడు సార్లు 100 డయల్ చేసిన, ఫోన్ లో సమాచారం ఇచ్చిన కానీ రాలేదు. పోలీసులు, అధికార పార్టీ నాయకులు కుమ్మకయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి భూములు కబ్జాలు చేయటానికేనా. నా స్వాధీనం లో ఉన్న భూమిపై కాంగ్రెస్ ఎంపీ అనుచరుడు, పిఏ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దౌర్జనానికి ఏది అడ్డు అదుపు లేదా. ఇదేనా ప్రజాపాలన ఎమ్మెల్యే గారు, ముఖ్యమంత్రి గారు. రాష్ట్రంలో గుండాయిజానికి ప్రోత్సహించడం, రైతుల భూములు కబ్జా



చెయడమేనా కాంగ్రెస్ ప్రభుత్వం పని అన్ని వాపోయారు

# పూర్వ విద్యార్థుల కలయిక

## ముఖ్య అతిథి: సంజీవ్ కుమార్ యాదవ్



**వెల్దండ జులై 06(పల్లె వెలుగు దినపత్రిక)** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం కేంద్రంలో జెడ్ పి పి ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి1997 సంవత్సరం విద్యార్థులు ఈరోజు %యిఎ% ఫామ్ హౌస్ లో కలుసుకున్నారు గత 28 సంవత్సరాల తర్వాత ఈరోజు పూర్వ విద్యార్థులు మాట ముచ్చట సంప్రదించుకున్నారులిపదవ తరగతి చదివిన విద్యార్థులు కలిసి ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నాను 1996-1997 పుట్టినరోజు కన్నతల్లి చదువుకున్న పాఠశాలలో ఎంత పెద్ద గదిగిన మరవకూడదని గుర్తు చేసుకుంటూ ఎంత పెద్ద ఉన్న స్థాయికి ఎదిగిన తల్లిదండ్రులను ఇప్పటికీ మరవకూడదని ఇలా మొత్తం ముందుకు సాగుతూ 1996-1997 వెల్దండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సన్నిధానం1996-1997 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ కలయిక ఆదివారం జరిగింది ఈ సందరేగా పూర్వ విద్యార్థుల సమావేశ ఏర్పాటు కమిటీ మాట్లాడుతూ మన తల్లిదండ్రులు మన గురువులు మన స్నేహితులు వారితో గడిపిన మధుర అనుభవాన్ని మన జీవితంలోకి వెలుగు తెచ్చిన ప్రతి ఒక్క గురువుకి ప్రత్యేక ఆహ్వానం అని తెలిపారు రేపు నిర్వహించు కోనున్న ఆత్మీయ సమరానికి ప్రతి ఒక్కరూ చిన్ననాటి ఉత్సాహం ఏమాత్రం తగ్గకుండా నిర్వహించడం జరుగుతుంది అదే ఉత్సాహంతో ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలిపారు

# సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిభిరం





### ఉచిత కంటి శిభిరం సేవలతో పేద ప్రజల కంట్లో వెలుగులు నింపుతున్న గొప్ప మనసున్న లీడర్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు... - ప్రముఖ గైనకాలజిస్ట్ డా.రమ్య గారు..

**కల్వకుర్తి జులై 06 (పల్లె వెలుగు దినపత్రిక)** కల్వకుర్తి నియోజకవర్గం పట్టణ కేంద్రంలోని %జఖ=% ఫంక్షన్ హాల్ కొనసాగుతున్న సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన ప్రముఖ గైనకాలజిస్ట్ %డ% మానవతా ఫౌండేషన్ చైర్మన్ డా.రమ్య గారు మాట్లాడుతూ...నిరుపేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలతో వారి కంట్లో వెలుగులు నింపుతున్న గొప్ప మనసున్న లీడర్ సుంకిరెడ్డి గారు అని,కంటి సర్జరీలతో పాటు ఉచిత అద్దాల పంపిణీ కూడా చేస్తూ ప్రతి ఒక్కరి కంటి సమస్యకు పరిష్కారం చూపిస్తున్నారని వారికి తన ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, వైద్య శిబిరానికి విచ్చేసిన ప్రజలతో మాట్లాడుతూ వారికి కంటి చికిత్సలకు సంబంధించిన వివరాలను తెలుసుకొని వారికి,ఉచిత కంటి శస్త్ర చికిత్సలు వాటి అవశ్యకతను వివరించి,ఈ సదవకాశాన్ని అందరికీ తెలియజేయాలని, కల్వకుర్తి పరిసర ప్రాంత ప్రజలందరు కూడా ఈ ఉచిత కంటి వైద్య శిభిరం సేవలు వినియోగించుకోవాలని తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో... మానవతా ఫౌండేషన్ సభ్యులు సందీప్,ప్రవీణ్ లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,నరేందర్ గౌడ్,జైపాల్ రెడ్డి,యూసఫ్, రఘు,గణేష్,రమేష్ నాయక్,శ్రీపతి,శేఖర్ ,రాఘవేందర్,శ్రీను, నాగిళ్ల శివ,మహేష్, భాస్కర్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండ లో కుంగ్ - ఫూ ట్రైనింగ్ క్యాంప్



**వెల్దండ జులై06 (పల్లెవెలుగు దినపత్రిక)** ఈ రోజు %ూూ% వెల్దండ లో వెల్దండ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో కుంగ్ - ఫూ ట్రైనింగ్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి గారు , వచ్చి విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించడం జరిగినది.మరియు గ్రాండ్ మాస్టర్ కనకం యాదవ్ గారు , చందు మాస్టర్ పాల్గొనడం జరిగింది.


# శ్రీ కాళహస్తి మహత్యం

శివ జ్యోతి ...

నేటికీ అఖండలంగా ప్రజ్వరిల్లుతోంది




పంచభూత లింగాలలో వాయు లింగం శ్రీ కాళహస్తి లో ఉన్నది.ఇక్కడి పరమేశ్వరుడు వాయువుకు ప్రతీక.వాయును కంటికి కనిపించదు.కనుక వాయువుకు సంకేతంగా గర్భ గుడిలో శివ జ్యోతి కదలడం ద్వారా శివుడు వాయువు రూపంలో వ్యక్తమవుతున్నాడని విశ్వసిస్తాం.గర్భగుడిలోకి వేరే ఏ మార్గము ద్వారా గాలి ప్రవేశించడానికి వీలు లేదు.అయితే బ్రిటీషు వాళ్ళు మనలను పాలించే రోజుల్లో మన విశ్వాసాన్ని మూఢ నమ్మకంగా ఎలీవేజువు చేయాలన్న ఉద్దేశ్యంతో ఆలయం తలుపులన్నీ మూసివేస్తే గాలి ( ఆక్సిజన్ ) అందక శివ జ్యోతి ఆరిపోతుందని చెప్పారు.అలా చేయడం ధర్మం కాదని ఎంతగా వారించినా అధికార మదం చేత బలవంతంగా ఆలయాన్ని మూసివేసారు. 24 గంటలు గడిచినా గర్భగుడిలోని శివ జ్యోతి దేదీప్యమానంగా కదులుతూ ప్రజ్వలిస్తూనే ఉన్నది. పరీక్షించిన బ్రిటీషు అధికారి శరీర భాగాలు ఒక్కొకటిగా చచ్చుబడిపోతు వొంట్లోని వేడి తగ్గిపోతూ ఊపిరి అందడం కష్టమయ్యింది అప్పుడు స్వామి వారి మహిమ వల్లే కాబోలు



ఇలా జరిగిందని తన తప్పు తెలుసుకుని వెంటనే ఆలయాన్ని తెరిపించి ప్రత్యేక పూజలు చేయమని అర్చకులకు మనవి చేసాడు.తనని ఆలయంలోకి తీసుకెళ్లమని చెప్పి అక్కడ స్వామి వారిని సేవించగా పూర్వ? చైతన్యం కలిగింది. అంతే కాకుండా ఈ స్వామి వారిని ఒక శ్రీ - సాలెపురుగు , కాళము - ఒక పాము , హస్తి - ఒక ఏనుగు పూజించడం ద్వారా ఈ క్షేత్రానికి శ్రీకాళహస్తి అనే పేరు వచ్చింది.

**శ్రీ కాళహస్తి మహత్యం**

**తిన్నడు భక్త కన్నప్పగా మారిన వైనం** ద్వాపరయుగంలో అర్జునుడే కలియుగంలో తిన్నడిగా అవతరించాడు,ఆ తిన్నడే భక్త కన్నప్పగా కీర్తి గడించాడు. తిన్నడి పుట్టుపూర్వోత్తరాలను, ఆతడు భక్త కన్నప్పగా ఎలా మారాడు అని మనము తెలుసుకుందాం. అర్జునుడు ఆ జన్మలో శివసాయుజ్యం పొందలేక పోవడాన మరో జన్మ ఎత్తాడు. తండ్రి, నాథనాథ దంపతులు తిన్నడి తల్లిదండ్రులు. తిన్నడు బోయ కుటుంబంలో జన్మించినందున రోజూ వేటకు వెళ్ళేవాడు. ఒకరోజు వేటాడడం పూర్వయ్యాక అడవిలోని ఓ చెట్టుకింద నిద్రపోయాడు. అలా పడుకున్నప్పుడు తిన్నడికి మహాశివుడు కనిపించి కొద్ది దూరంలో ఉన్న గుడికి వెళ్ళమని చెప్పినట్లు కల వచ్చింది. తిన్నడు నిద్ర నుండి మేల్కొనగానే ఒక దుప్పి కనిపించింది. తిన్నడు దాన్ని వేటాడుతూ వెళ్ళి మొగలేరు చేరుకున్నాడు. అక్కడ సరిగ్గా తనకు కలలో కనిపించిన శివలింగం దర్శనమిచ్చింది. తిన్నడు మురిసిపోయి "అయ్యా, శివయ్యా! నీకు నామీద ప్రేమ ఉంటే మా ఇంటికి రా" అని పిలిచాడు. మహాశివుడు రాకపోవడంతో తిన్నడు ఇల్లూవాకిలీ మరచి అక్కడే ఉండిపోయాడు. ఇక పొద్దస్తమానం శివుని సేవలోనే గడపసాగాడు. ఉదయం లేస్తూనే శివలింగం ఉన్న ప్రదేశాన్ని ఊడ్చి శుభ్రం చేస్తాడు. నోటితో నీళ్ళు తెచ్చి శివలింగానికి అభిషేకం చేస్తాడు. చేతుల్లో పట్టినన్ని బిల్వపత్రాలు తెచ్చి లింగాన్ని అలంకరిస్తాడు. వేటాడి తెచ్చిన మాంసాన్ని నైవేద్యంగా సమర్పిస్తాడు. అదే ఊరిలో ఉన్న శివగోచార అనే భక్తుడికి తిన్నడి తీరుతెన్ను నచ్చలేదు. నోటితో నీళ్ళు తెచ్చి శివలింగంమీద పోయడం, మాంసాహారం నైవేద్యంగా పెట్టడం అంతా జుగుప్స కలిగించింది. "మహేశ్వా, ఈ విపరీతాన్ని నేను చూడలేకపోతున్నాను. పాపపంకిలమైన పనులు చేయడమే కాదు, చూడటమూ ఘోరమే.. ఇంతకంటే చనిపోవడం మేలు..." అని దుఃఖిస్తూ, తలను శివలింగానికి కొట్టుకుని చనిపోబోయాడు. మహాశివుడు చిరునవ్వు నవ్వి "ఆగు.. తొందరపడకు.. ఇక్కడే దాక్కుని, ఏం జరుగబోతోందో చూడు.." అన్నాడు. శివగోచారుడు మహాశివుడు చెప్పినట్లే చేశాడు. శివలింగం చాటుగా వెళ్ళి నిలబడ్డాడు. అప్పుడే నోటితో నీళ్ళు తెచ్చిన తిన్నడు ఎప్పట్లాగే శివలింగానికి అభిషేకం చేశాడు. బిల్వపత్రాలతో అలంకరించి, మాంసాన్ని నైవేద్యంగా సమర్పించి పూజ చేశాడు. అయితే, శివుడు తనకు



పెట్టిన నైవేద్యాన్ని ఆరగించలేదు. ఎందుకిలా జరిగింది, శివుడు తనను తిరస్కరిస్తున్నాడా అనుకుని బాధగా చూశాడు తిన్నడు. తీరా చూస్తే, శివుడి కంటిలోంచి కన్నీరు కారుతోంది. రుధిరని నేత్రంలోంచి కన్నీరు కారడం తిన్నడు భరించలేకపోయాడు. తిన్నడు పరిగెత్తుకుంటూ వెళ్ళి ఔషధ మొక్కల ఆకులు తెచ్చి, రాతిమీద నూరి, దానితో కంటికి కట్టు కట్టాడు. తీరా చూస్తే, రెండో కంటి నుండి రక్తం కారుతోంది. ఇక తిన్నడు సహించలేకపోయాడు. బాణంతో తన కన్ను తొలగించి మహాశివునికి అమర్చాడు. కానీ, అప్పుడు మొదటి కంటిలోంచి రక్తం కారడం మొదలైంది. తిన్నడు మరింత దుఃఖిస్తూ, "శివా, నా రెండో కన్ను కూడా తీసి పెడతాను.." అంటూ శివుడికి రక్తం కారుతున్న కంటిని గుర్తించేందుకు తన కాలిని, ఆ కన్ను దగ్గర పెట్టి, రెండో కంటిని పెకిలించి తీసి శివునికి అమర్చబోయాడు. అదంతా వెనకనుంచి చూస్తున్న శివగోచారి ఆశ్చర్యానికి అంతు లేకపోయింది. తిన్నడి అపరిమిత భక్తిప్రపత్తులకు శివుడు ప్రత్యక్షమయ్యాడు. తిన్నడు మరో కన్ను పెకిలించకుండా వారించి, "భక్తా, నీ నిస్వార్థ భక్తికి మెచ్చాను.. కన్ను అప్పగించిన నువ్వు ఇకపై కన్నప్పగా ప్రసిద్ధమౌతావు... సినలైన భక్తుడిగా చిరస్థాయిగా నిలిచిపోతావు.." అంటూ శివసాయుజ్యాన్ని ప్రసాదించాడు. శివగోచారుడు ఆ ఉదంతాన్ని కళ్ళప్పగించి చూస్తుండి పోయాడు. **ఓం నమః శివాయ**

పల్లె వెలుగు
కర్నూలు బ్యూరో



# ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి 50,116 రూపాయల విరాళం అందజేత



**వెల్దండ జులై 6 (పల్లె వెలుగు దినపత్రిక)** వెల్దండ మండల పరిధిలోని తిమ్మి నోనీ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్ల మ్మ ఆలయ నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు హరికిషన్ నాయక్,మాజీ సర్పంచ్ రామచంద్రా రెడ్డి చేతుల మీదుగా ఆలయ కమిటీ నిర్వాహ కులకు ఆదివారం 50,116 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డారు.. తిమ్మి నోనీ పల్లి,రాచూర్ తండా ప్రజలకు ఎల్లప్పుడా అండ గా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రశాంత్ రెడ్డి రమా కాంత్ రెడ్డి యాది రెడ్డి రమేష్ రెడ్డి శివరాజ్ గౌడ్ శేఖర్ గౌడ్ రవి గౌడ్ శ్రీను శ్రీకాంత్ జగదీష్ హర్ష కృష్ణ రాము స్వామి కృష్ణ య్య బాల్ రాజ్ వెంక టయ్య నాగమ్మ అలి వేల మ్మ చంద్రమ్మ అలివేల శోభన్ నరసింహ లక్ష్మ య్య గోపాల్ నాయక్ చిన్న నాయక్ కిషన్ గోపా ల్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 8న శ్రీశైలం గేట్లు ఓపెన్!



**పల్లె వెలుగు న్యూస్:** ఏపీలోని శ్రీశైలం రిజర్వాయర్‌కు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 1.88 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కావడంతో అధికారులు గేట్లు తీయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుత నీటిమట్టం 878 అడుగులుగా ఉండగా, పూర్తి సామర్థ్యం 885 అడుగులు. ఈ నేపథ్యంలో జులై 8, 9 తేదీల్లో క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయనున్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



**కల్వకుర్తి జులై 06 (పల్లె వెలుగు దినపత్రిక)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కల్వకుర్తి శాఖ ఆధ్వర్యంలో జులై 9 జాతీయ విద్యార్థి దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు కల్వకుర్తి నగరంలోని వివిధ వసతి గృహాలల్లో విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వంశీ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 76 వసంతాలు పూర్తిచేసుకుని 77వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్న సందర్భంగా వివిధ విద్యార్థి వసతి గృహాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం నేర్పుకుంటారు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విద్యార్థుల సమస్యల పైన పోరాటమే కాకుండా విద్యార్థులను ఒక దేశభక్తులుగా క్రమశిక్షణగా తీర్చిదిద్దుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి హరికృష్ణ? నగర కార్యవర్గ సభ్యులు దేవ సింగ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

పల్లె వెలుగు
సోమవారం 07-07-2025

# పోతిరెడ్డిపాడు నుండి సాగునీటి విడుదల.





## బానకచర్ల వల్ల తెలంగాణకు నష్టం లేదు .... మంత్రి బిసి జనార్దన్ రెడ్డి. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.... గిత్త జయసూర్య.

జూపాడుబంగ్లా జూలై: 6 :( పల్లెవెలుగు జూపాడు బంగ్లా మండలంలోని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి తాగు ,సాగు నీటిని రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ,ఎంపీ బైరెడ్డి శబరి ,నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య లు ప్రత్యేక పూజలు నిర్వహించి ఐదవ గేటు ద్వారా క్రిందికి సాగు తాగు నీటిని ఆదివారం ఎస్ఆర్ఎంసిలోకి విడుదల చేశారు. ఈ సందరరేగా గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి చీరే సారే సమర్పించారు. అనంతరం రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురవడంతో శ్రీశైలం జలాశయము నందు 878 అడుగులకు నీటిమట్టం చేరడంతో రాయలసీమ రైతాంగానికి సాగు తాగునీరు అందించేందుకు పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నుండి 20 క్యూసెక్కుల నీటిని ఎస్సార్ ఎం సి కి విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ నీటిని బానకచర్ల హెడ్ రెగ్యులేటర్ ద్వారా తెలుగంగ ,ఎస్సార్ బీసీ లకు సాగు తాగు నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. అలాగే గోరుకల్లు రిజర్వాయర్ ద్వారా రైతులకు సాగు తాగునీరు విడుదల చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో గత పాలకుల నిర్లక్ష్య వైఖరి ఫలితంగా సాగునీటి ప్రాజెక్టులు పడకేశాయన్నారు. మిడుతూరు మండలంలోని అలగనూరు రిజర్వాయర్కు పడ్డ గండిని పూడ్చేందుకు 30 కోట్లు అప్పట్లో ఖర్చయ్యేదని ఆ ప్రభుత్వం నిర్లక్ష్యం ఫలితంగా నేడు రూ.100 కోట్ల నుండి రూ .150 కోట్లకు ఖర్చు అయ్యే పరిస్థితి నెలకొందన్నారు. అయినప్పటికీ త్వరలోనే గండిని పూడ్చేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. త్వరలో పోలవరం ప్రాజెక్టును కూడా పూర్తి చేస్తామన్నారు. బానకచర్ల వల్ల తెలంగాణకు నష్టం ఏమీ లేదన్నారు. కేవలం మిగులు జలాలను మాత్రమే వాడుకోవడం జరుగుతుందన్నారు. బానకచర్ల వల్ల రాష్ట్రం రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలమవుతుందని ఆయన అన్నారు. అయితే కొందరు రాజకీయాల కోసం మాత్రమే ఈ ప్రాజెక్టుపై విమర్శలు గుప్పిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రాజెక్టుల పై ద ృష్టి సారించిందన్నారు. అనంతరం నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు.

ఇప్పటికే రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ పొగాకు ,మామిడి తదితర పంటల రైతులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. రైతులకు సాగునీరు తాగునీరు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ టిడిపి సీనియర్ నాయకులు మాంగ్ర సురేంద్ర నాథ్ రెడ్డి ,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్ , పగి డ్యాల మండల కన్వీనర్ పలు చాని మహేశ్వర్ రెడ్డి ,గుండ్రెడ్డి మోహన్ రెడ్డి ,మాజీ ఎంపీపీ మందటి వెంకట సుబ్బారెడ్డి ,మైనార్టీ నాయకులు జమీల్ ,మాజీ కౌన్సిలర్ మూర్తి జావలి , పోతులపాడు మాజీ సర్పంచ్ రవికాంత్, జిల్లా ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. నందికొట్కూర్ రూరల్ సిఐ టి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.





## తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ సిద్దేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు



అమరాపురం పల్లెవెలుగు ) జులై 06: మండల పరిధిలోని శైవ క్షేత్రం హేమావతి గ్రామం నందు ప్రసిద్ధి వాంచిన శ్రీ హేంజేరు సిద్దేశ్వర స్వామికి ఆదివారం వైకుంఠ ఏకాదశి సందరరేగా స్వామివారికి విశేష ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు సిద్దలింగేశ్వర స్వామి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉదయం స్వామివారికి పంచామ ృతాభిషేకం రుద్రాభిషేకం మరియు ప్రత్యేక అలంకరణ చేసి స్వామివారికి మహా మంగళహారతి నిర్వహించినట్లు తెలియజేశారు. వైకుంఠ ఏకాదశి పండుగ ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చొరవతో త్రాగునీరు మరియు కాల క ృత్యాల మరుగుదొడ్లు తదితర సమస్యలపై ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ తెలిపారు.

## చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంకు చందా



బనగానపల్లె జులై 6 పల్లెవెలుగు నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం ఆలయ అభివ ృద్ధికై నంద్యాల వాస్తవ్యులు %వీ%. రితేష్ రెడ్డి ( నవోదయ కాంట్రాక్టర్ ) వారి కుటుంబ సభ్యులు రూ. 25,000/- చందాను డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షం లో ఆలయ అర్చకులకు అందచేశారు.

## తిరుమల అన్నప్రసాద కేంద్రంలో ఇకపై రాత్రివేళ కూడా వడలు వడ్డింపు

శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఓ శుభవార్త అందించింది. ఇప్పటివరకు కేవలం మధ్యాహ్న భోజనంలో మాత్రమే అందిస్తున్న వడలను ఇకపై రాత్రి భోజన సమయంలో కూడా వడ్డించాలని నిర?యించింది. ఈ మేరకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆదివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. తిరుమలలోని మాత ృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు అందించే భోజనంలో ఈ కొత్త మార్పును అమలు చేయనున్నారు. భక్తుల నుంచి వస్తున్న అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని, వారికి మరింత సంత ృప్తికరమైన సేవలు అందించే లక్ష్యంతో ఈ నిర?యం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## శ్రీ కామేశ్వరి అమ్మవారికి 23 తులాల వెండి లక్ష్మీకాసుల హారం విరాళం



మహానంది జూలై 06పల్లెవెలుగు - మహానంది పుణ్యక్షేత్రంలో కొలువైన శ్రీ కామేశ్వరీ సహిత మహానందీశ్వర స్వామివారికి ప్రొద్దుటూరుకు చెందిన గంగి వెంకటసుబ్బయ్య , వెంకటసుబ్బమ్మ దంపతులు 23 తులాల వెండి లక్ష్మీకాసుల హారంతో పాటు పట్టు వస్త్రాలు అందించినట్లు ఆలయ ఏఈఓ ఎర్రమల మధు,ఇన్‌చార్జ్ సూపరిం టెండెంట్ పి. సుబ్బారెడ్డి తెలిపారు. ఈ మేరకు వారు కార్యాలయానికి చేరి హారం,పట్టు వస్త్రాలు అందించగా దాతలకు స్వామి,అమ్మవారి ప్రసాదాలు అందించి సన్మానించారు. మరియు వినుకొండ వడ్డెంగుంట గ్రామానికి చెందిన మిలియంపల్లి సాన్విక గోసంరక్షణ నిధికి రూ 10,116/- భక్తితో సమర్పించారు.

## యువతకు ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

### మొదటి ఏడాదిలోనే 5.50 లక్షల ఉద్యోగాలు కల్పనకు కృషి
### ఈనెల 13న తణుకులో మెగా జాబ్ మేళా నిర్వహణ
### తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి

తణుకు చీఫ్ బ్యూరో జులై 6 పల్లెవెలుగు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ క ృషి చేస్తున్నట్లు తణుకు ఎమ్మెల్యే ఆరుమెల్లి రాధాక ృష? పేర్కొన్నారు. మొదటి ఏడాదిలోనే దాదాపు రూ. 9.50 లక్షల కోట్లు పెట్టుబడితో సుమారు 5.50 లక్షలు ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ప్రభుత్వం క ృషి చేస్తుందని వెల్లడించారు. ఆదివారం తణుకులోని కూటమి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే రాధాక ృష? మాట్లాడారు. ఎమ్మెల్యే రాధాక ృష? మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలోనే పెట్టుబడును సాధించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై నమ్మకంతో ఎంతోమంది పారిశ్రామికవేత్తలు భారీ స్థాయిలో పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు రావడం విశేషమని అన్నారు.




## రక్తదానం చేయండి... ప్రాణదాతలు కండి..

### డీఎస్పీ కే ప్రమోద్
### దానాలలో కెల్లా రక్తదానం గొప్పది: డీఎస్పీకే ప్రమోద్



ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 6 పల్లెవెలుగు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ పిలుపునిచ్చారు. ఆళ్లగడ్డ బ్లడ్ డోనర్స్ టీమ్ మొదటి వార్షికోత్సవం సందరరేగా నంద్యాల బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని డీఎస్పీ ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తల సేమియా, చిన్నపిల్లలు గరిణే స్త్రీల కోసం రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ సందరరేగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో డీఎస్పీ కే ప్రమోద్ ను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పట్టణ ఎస్ఐ నగిన కార్యక్రమంలో పాల్గొని రక్తదాతలను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులను ఎస్సై అభినందించారు .అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందరరేగా కమిటీ అధ్యక్షులు హుస్సేన్ సభ్యులు ఎస్సై నగీనాను శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో బ్లడ్ డోనర్స్ అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్, ప్రజ్ఞా డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ శివరామిరెడ్డినంద్యాల బ్లడ్ సెంటర్ మేనేజర్ బ్లడ్ అచ్చు,ఉపాధ్యక్షుడు చంటి, సెక్రెటరీ శివ ట్రెజరీ హరీశ్ సుబ్బారెడ్డి దూదేకుల బాబుసభ్యులుఇమ్రాన్,నజీర్, బబ్లూ పాల్గొన్నారు



## మహానంది పుణ్యక్షేత్రంలో ఆలయ శుద్ధి కార్యక్రమం



మహానంది, జూలై 06 (పల్లెవెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో ఆలయ ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అధికారులు ఆలయ శుద్ధి కార్యక్రమం నిర్వహించారు.ఆదివారం క్షేత్రంలోని గరాలేయం, అంతరాలయం, ముఖమండపం, మండపాలు, ధ్వజస్తంభం, రాజగోపు రంతో సహా అన్ని గోపురాలను విశేషమైన మూలికా ద్రవ్యాలతో ఆలయ శుద్ధి చేశారు.భక్తుల సహకారాలతో ఆలయం శుద్ధి చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య,దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు .

## రాయలసీమకు సాగునీటి ప్రవాహం ప్రారంభం, బనకచర్ల నుండి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గిత్త జయసూర్య





పల్లెవెలుగు వెలుగోడు: రాయలసీమ సాగునీటి అవసరాలపై క ృషి చేస్తూ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య తో కలిసి ఆదివారం బనకచర్ల కాంప్లెక్స్ నుండి తెలుగుగంగ, కేసి కెనాల్స్ కు నీటిని అధికారికంగా విడుదల చేశారు.ఈ సందరరేగా రైతులు మరియు ఎన్డీయే కూటమి నాయకులు ఎమ్మెల్యేలను ఘనంగా స్వాగతించారు.బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ: “గత ఏడాదికంటే 21 రోజుల ముందుగానే పోతిరెడ్డిపాడు ద్వారా బనకచర్ల నుండి సాగునీటిని రాయలసీమకు అందించగలగడం ఒక మైలురాయి. ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ వల్ల సాధ్యపడింది.” అలానే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులపై చూపిన నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతూ, గతంలో గేట్లకు గ్రీసు పెట్టేందుకు కూడా నిధులు ఇవ్వలేదు అన్నట్టు వ్యాఖ్యానించారు. ఈ ఏడాది ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుంచి సాగునీటి ప్రాజెక్టులను తిరిగి గాడిలో పెట్టామని, రైతులకు సరిపడ నీరు సమయానికి అందించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమం రాయలసీమ రైతులలో ఆశాజ్యోతి నింపిందిగా మండల వ్యాప్తంగా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి వ్యవసాయం, నీటిపారుదల రంగాల్లో ప్రాధాన్యత పెంచుతూ, ప్రజల భవిష్యత్తుకు దోహదపడే చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో: తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రాంతీయ అధికారులు, గ్రామస్తులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఐదు సంవత్సరాలు కష్టపడిన బత్యాలకే టీడీపీ ఇంచార్జి ఇవ్వాలి

## శ్రీ శీతల గంగమ్మకు 216 కొబ్బరికాయలు

సిద్దవటం పల్లెవెలుగు జూలై 6 రాజంపేటలో గత ఐదు సంవత్సరాలు ఎవరైతే కష్టపడ్డారో వాళ్ళకే రాజంపేట టీడీపీ ఇంచార్జి ఇవ్వాలని మాధవరం వన్ శీతల గంగమ్మ తల్లికి 216 కొబ్బరికాయలు రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు మొక్కు తీర్చుకున్నారు సిద్దవటం మండలం మాధవరం వన్ లో ఎన్నార్ఐ చంద్ర ఆధ్వర్యంలో శీతల గంగమ్మకు 216 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం రాజంపేటలో ఉన్న గందరగోళ పరిస్థితి ఎప్పుడు లేదని దానికి కారణం గత ఐదు సంవత్సరాలు రాత్రి, పగలు కష్టపడిన బత్యాలకు టికెట్ ఇవ్వకపోవడమే అని పలువురు పేర్కొన్నారు. రాష్ట్రమంతా గెలిచినా కచ్చితంగా గెలిచే రాజంపేట ఓడిపోవడం దురద ృష్టమని అన్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన సుగవాసి సుబ్రమణ్యం తిరిగి రాయచోటికి వెళ్లిపోయారు కాబట్టి చివరి నిమిషంలో టికెట్ చేజారిన బత్యాలకు ఇంచార్జి ఇవ్వాలని, ఆయనకు ఇంచార్జి ఇస్తే పార్టీ రాజంపేటలో తిరిగి బలపడుతుందని శాశ్వత ఇంచార్జి బాధ్యతలు బత్యాల చెంగలరాయుడుకు ఇవ్వాలని పలువురు అధిష్టానాన్ని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు రామచంద్రయ్య,భగవాన్ సహాయ రెడ్డి, అసెంబ్లీ అధికార ప్రతినిధి రామ్మోహన్ నాయుడు, కూటమి యువ నేత శ్రీకాంత్, మన ఊరి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ రవికుమార్,మండల టిడిపి అధ్యక్షులు హరి, ఒంటిమిట్ట మండల టిడిపి నేత కిరణ్ స్వామి, జిలాని భాష, పుత్త సుధీర్ తదితర మండల టిడిపి నేతలు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ అయిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



అమరావతి చీఫ్ బ్యూరో జూలై 6 పల్లెవెలుగు ఆదివారం ఉండవల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు మర్యాద పూర్వకంగా వారితో భేటీ అయ్యారు ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు గురించి ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ వివరించారు,సంవత్సర పాలనలో బాపట్ల నియోజకవర్గంలో ఇప్పుడు వరకు చేపట్టిన అభివ ృద్ధి కార్యక్రమాలు ముఖ్య మంత్రికి నరేంద్ర వర్మ తెలియచేశారు. అదే విధంగా రాబోయే రోజుల్లో బాపట్ల నియోజకవర్గంలో ఉన్న సమస్యలు మరియు రాబోయే రోజుల్లో వివిధ శాఖల వారీగా చెప్పట్టే రూ. 97,18,00,000/- ల అభివ ృద్ధి కార్యక్రమాల మీద సిద్ధం చేసిన ప్రణాళికలను మరియు ప్రతిపాదనలను ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అందచేశారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల్ %ా%4 లో భాగంగా బాపట్ల పట్టణం లోని బెతని కాలనిలో నివాసం ఉంటున్న చిన్నారులు సందీప్, హేమ శ్రీ లను నరేంద్ర వర్మ దత్తత తీసుకున్న విషయం ని ప్రస్తావించి వారిని ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా ప్రపంచ గ్రామీణ అభివృద్ధి దినోత్సవం



అమరాపురం పల్లెవెలుగు జూలై 06: మండల కేంద్రంలోని స్థానిక మేజర్ పంచాయతీ గ్రామ సచివాలయం ప్రాంగణం నందు డిప్యూటీ ఇన్చార్జి ఎంపీడీవో సుధాకర్ ఆధ్వర్యంలో ప్రపంచ గ్రామీణ అభివ ృద్ధి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. లో ముఖ్య అతిథులుగా ఏపీఓ శివన్న, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ దేశంలోనే గ్రామం ఎప్పుడైతే అభివ ృద్ధి చెందుతుందో అప్పుడే దేశం అభివ ృద్ధి చెందుతుందని ఏపీఓ శివన్న తెలిపారు. ఇన్చార్జ్ డిప్యూటీ ఎంపీడీవో సుధాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి గ్రామ అభివ ృద్ధికి తమ వంతు గ్రామీణ అభివ ృద్ధికి కూటమి ప్రభుత్వం వేలాది రూపాయలను హెచ్చిస్తుందని ఆయన తెలిపాడు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వాటిని అమలుపరిచే దిశలో అందరమూ క ృషి చేయాలని సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ముత్యాలప్ప, తెదేపా మహిళ మండల నేత లక్ష్మీదేవి, విజయమ్మ, సీసీ గోపాల్, సచివాలయ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు



పల్లెవెలుగు గడివేముల పాణ్యం నియోజకవర్గం గడివేముల మండలం కె.బొల్లవరం గ్రామంలో ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారి ఆదేశాల మేరకు నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగులి కార్యక్రమంలో కె.బొల్లవరం టీడీపీ నాయకులు గడివేముల క్లస్టర్ ఇంచార్జ్ శ్రీమతి బత్తుల సుభద్రమ్మ గారి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు కరపత్రాలు అందజేసి, సూపర్ సిక్స్ పథకాలతో సహా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి, రాష్ట్రాన్ని మళ్లీ సంక్షేమ,అభివ ృద్ధిపథంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం క ృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు బత్తుల ప్రతాప రెడ్డి గారు, గ్రామ టీడీపీ ఉపాధ్యక్షులు తలారి బాలచంద్రుడు గారు, బూత్ ఇంచార్జి లు మరియు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు...

# పంటల బీమాపై రైతులకు అవగాహన



మహానంది జూలై 06 పల్లెవెలుగు:- కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంటల బీమా వారోత్సవాల్లో భాగంగా నంద్యాల జిల్లాలోని పలు మండలాల్లో బీమా ప్రతినిధులు తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. పాణ్యం,బనగానపల్లె మండలాల్లో బీమా అవగాహన కల్పించారు.వరికి ఎకరాకు 1600,అరటికి ఎకరాకు 2750 రూపాయలు,వేరుశనగకు 560 రూపాయలు చెల్లించి బీమా పొందవలసిందిగా ఇన్సూరెన్స్ చేసుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ సునీల్ తెలిపారు.ప్రీమియం చెల్లించడానికి ఆఖరి తేదీ ఈనెల 15 కావున అందరూ ప్రీమియం చెల్లించి బీమా పొందవలసిందిగా ఆయన కోరారు.ఆధార్ కార్డు ,బ్యాంక్ అకౌంట్ బుక్ ,భూమి పాస్ బుక్ ,పంట వేసినట్లు ధ్రువీకరించే పత్రము కావాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్లు వినయ్ , పవన్,నరేంద్ర,రైతులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ వైష్ణవి హాస్పిటల్ లో ఉచిత గుండె వైద్య శిబిరం

## శ్రీ వైష్ణవి హాస్పిటల్ అధినేత : డాక్టర్. కే . శ్రీ రాఘవ. (కిమ్స్ హాస్పిటల్)



డోన్ జూలై 06 పల్లెవెలుగు డోన్ పట్టణంలోని కంబాలపాడు రోడ్డు సర్కిల్లో గల శ్రీ వైష?వి హాస్పిటల్ నందు నేడు అనగా సోమవారం డోన్ నియోజకవర్గ ప్రజల కోసం శ్రీ వైష?వి హాస్పిటల్ , కర్నూలు కిమ్స్ హాస్పిటల్ వారు సంయుక్తంగా ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీ వైష?వి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కె. రాఘవ పత్రికా ముఖంగా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ శ్రీ వైష?వి హాస్పిటల్ ను ఆదరిస్తున్న డోన్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశంతో తాము, కర్నూలు కిమ్స్ హాస్పిటల్ సంయుక్తంగ ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, గుండె కు సంబందించిన టుడిఎకో తోపాటు టెస్టు ఉచితంగా చేస్తున్నామని, ఈ అవకాశాన్ని డోన్, బేతంచర్ల, ప్యాపిలి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పత్రికాముఖంగా కోరారు. అలాగే ఇకనుండి ప్రతినెలా మొదటి సోమవారం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని . ఉచిత వైద్య శిబిరంలో చికిత్స తీసుకోదలచిన వారు నేటి ఉదయం 9 గంటల లోపు ఈ నెంబర్లకు 08516-295555,6309766163 ఫోన్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్. హితేష్, హుస్సేన్, రజాక్ యాదవ్ కోరారు.

# శ్రీమద్భవద్గీతపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు



సిద్దవటం పల్లెవెలుగు జూలై 6 మండలంలోని మాధవరం వన్ గ్రామపంచాయతీ లోని శ్రీ భద్రాద్రి భావనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం తొలి ఏకాదశి పురస్కరించుకుని శ్రీమద్భ గీత 12వ అధ్యాయము భక్తి యోగం పై విద్యార్థిని విద్యార్థులకు వక్త ృత్వ పోటీలను నిర్వహించారు సిద్దవటం ఏఎస్ఐ సుబ్బరామచంద్ర ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు వక్త ృత్వ పోటీలకు దాదాపు 50 పైకి పైగా విద్యార్థులు పాల్గొన్నారు గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ త ృతీయ బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా ఏఎస్ఐ సుబ్బరామచంద్ర మాట్లాడుతూ శ్రీమద్ భగవద్గీత విద్యార్థులచే మారుమూల గ్రామాలలో విస్తరింప చేయాలని తొలి ఏకాదశి రోజునే ఈ వక్తృత్వ పోటీలను నిర్వహించామన్నారు అనంతరం భక్తులచే విష్ణు సహస్రనామ సామూహిక పారాయణ కార్యక్రమాలు, గోవింద నామాలు చదివారు ఈ కార్యక్రమంలో శ్రీమద్ భగవద్గీత ఆధ్యాత్మికవేత్త సుబ్బారెడ్డి, విష్ణు సహస్రనామ పారాయణము సంఘ సభ్యులు రాఘవేంద్రం, ఆధ్యాత్మిక భక్తుడు చంద్రశేఖరు, రిటైర్డ్ తహసిల్దార్ జయన్న, ఉపాధ్యాయుడు రూప, కడపకు చెందిన ఆర్యవైశ్య వ ృద్ధాశ్రమం నుంచి, కడప ఆకుల వీధి శ్రీ రామాలయం నుంచి భక్తులు ఆలయ కమిటీ సభ్యులు స్థానిక భక్తులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ మద్దిలేటి స్వామికి శయన ఏకా దశి వేడుకలు.



బేతంచెర్ల జూలై 06 (పల్లెవెలుగు). బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసి ఉన్న,ప్రముఖ వైష?వ పుణ్య క్షేత్రం,లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ మద్దిలేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నందు, వెలసిన శ్రీమద్దిలేటీ స్వామి వారికి శయన ఏకాదశి వేడుకలు ఆదివారం నాడు ఉప కమీషనర్ %ఱ% శ్రీ మద్దిలేటీ స్వామి దేవాలయం కార్య నిర్వహణ అధికారి డి. రామాంజనేయులు, ప్రధాన అర్చకులు, వేద పండితులు, ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# వెలుగోడులో భారీ అగ్నిప్రమాదం, లక్షల రూపాయల నష్టం..



పల్లెవెలుగు వెలుగోడు: పట్టణంలోని సిపి నగర్ లో అర్ధరాత్రి తీవ్రమైన అగ్నిప్రమాదం చోటుచేసుకుని భారీ ఆస్తినష్టం కలిగించింది.ఈ ప్రమాదం జయరాజు అనే వ్యక్తికి చెందిన కార్పెంటర్ షాపులో చోటుచేసుకుంది. షాపులో ఉన్న టేకు, పలాస వంటి విలువైన కర్రతో తయారు చేసిన గ ృహోపకరణాలు, వర్క్ షాప్ కు సంబంధించిన మిషనరీలు మరియు షెడ్ పూర్తిగా మంటలకు గురై బూడిదయ్యాయి. అని యజమాని వివరించగా, రూ.15 లక్షలకు పైగా ఆస్తినష్టం సంభవించినట్లు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం షార్ట్ సర్క్యూట్ అయ్యి మంటలు వ్యాపించి ఉండవచ్చనే అనుమానం వ్యక్తమవుతోంది. "జీవితం నిబ్బరంగా కొనసాగించేందుకు మా వర్క్ షాప్ ఇది పూర్తిగా బూడిద అయింది. ప్రభుత్వం నుంచి తగిన నష్ట పరిహారం ఇవ్వాలని కోరుతున్నాం"అని బాధితుడు జయరాజు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.


# రాష్ట్ర స్థాయి చదరంగం టోర్నమెంట్ కు జిల్లా జట్టు ఎంపిక పోటీలు

-13 సంవత్సరాల లోపు బాల బాలికలకు జిల్లాస్థాయి పోటీలు

-ప్రారంభించిన జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష్ణ

నంద్యాల ప్రతినిధి. జూలై 06 . (పల్లెవెలుగు ):ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 2,3వ తేదీలలో మచిలీపట్నంలో నిర్వహించనున్న 13 సంవత్సరాల లోపు బాల, బాలికల రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్ లో పాల్గొనే నంద్యాల జిల్లా జట్ల క్రీడాకారులను ఎంపిక చేయడం కోసం ఆదివారం నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో,స్థానిక నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో చదరంగం పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా చెస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నంద్యాల చెస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష్ణ, నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నెరవాటి క ృష్ణ? సాయి రోహిత్, ప్రముఖ సర్జన్ డాక్టర్ నీలా ప్రసాద్ అతిథులుగా పాల్గొని చెస్ బోర్డు పై పావులను కదిలించి పోటీలను ప్రారంభించారు.ఈ పోటీలలో 100 మంది చదరంగం క్రీడాకారులు నంద్యాల జిల్లా వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రవిక ృష్ణ? మాట్లాడుతూ చదరంగం క్రీడాకారులు ఏకాగ్రతతో, క్రమశిక్షణ తో నిరంతరం సాధన చేస్తే విజయాలు లభిస్తాయని అన్నారు. చదరంగం క్రీడ మెదడు ను పదును పెట్టి బాల మేధో సంపత్తి పెంచుతుందని అన్నారు.తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించాలని కోరారు.నెరవాటి క ృష్ణ? సాయి రోహిత్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మానసిక వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు.తమ పాఠశాలలో చదరంగం పోటీలను నిర్వహించడానికి భవిష్యత్తులో కూడా తమ వంతు సహకారం అందజేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నెరవాటి క ృష్ణ? సాయి రోహిత్, డాక్టర్ నీలా ప్రసాద్, జిల్లా వైద్య శాఖ కార్యాలయం ఏ.వో. డాక్టర్ భరత్, నేషనల్ ఆర్బిటర్ సుజాత, జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి,క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ ప్రభుత్వ విధానాలతో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం

## సుపరిపాలన తొలి అడుగులో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



మహానంది జూలై 06 పల్లెవెలుగు):- ' సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం మహానంది మండలం తమ్మడపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు.ప్రతి ఇంటికి వెళ్లి, వారి యోగక్షేమాలు అడిగి, వారికి అందుతున్న సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ విధానాలతో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం అయిందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక వ్యవస్థలన్నీ గాడిలో పడుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి,మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని,మండల టిడిపి అధ్యక్షులు కంచర్ల శివశంకర్,తెలుగుగంగ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ చింతం క్రాంతి కుమార్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ నరాల మౌలిశ్వర్ రెడ్డి, ఆర్.ఎస్ గాజులపల్లి సర్పంచ్ అస్లాం భాషా,మండల టీడీపీ నాయకులు బుడ్డారెడ్డి శ్రీనివాస రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు జనార్దన్ రెడ్డి,టీడీపీ నాయకులు,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.



# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



అమరాపురం పల్లెవెలుగు జూలై 06: మండల కేంద్రంలోని స్థానిక గొల్ల హట్టి పరిసర ప్రాంతాలలో పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ యువత అధ్యక్షుడు కేఎన్ఎం శివకుమార్ యాదవ్ మరియు వారి సన్నిహితులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఏడాదిలో తల్లికి వందనం ప్రతి విద్యార్థికి 15000, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, యువతకు ఉద్యోగాలు, దీపం పథకం, రైతు సంక్షేమం, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం వచ్చే నెల ఆగస్టు 15 నుండి ప్రారంభించే కార్యక్రమం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, ఈ ఏడాదిలో రాష్ట్రానికి తెచ్చిన కంపెనీలు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ తెదేపా అధ్యక్షుడు ఎంజారప్ప, ఉపాధ్యక్షుడు హరీష్ కుమార్, బూత్ ఇంచార్జ్ నాగన్న, ఈ షాప్ మంజునాథ్, జాలి బావి ఈరలింగప్ప, సీనియర్ నాయకులు కాంతా రాజు, మంజునాథ్, దాదా పీర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యరహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్.





## ఏపీ పోలీస్ ఈగల్ వింగ్ హెడ్, ఐజి శ్రీ ఆకే. రవి కృష్ణ

**విజయవాడ చీఫ్ బ్యూరో జులై 6 పల్లెవెలుగు** మాదకద్రవ్యాలైన నల్లమందు,గంజాయి, కోకైన్, హెరాయిన్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై యువత విద్యార్థులు నిర్వీర్యమైపోతున్నారని ఏపీ ఈగల్ హెడ్, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆర్కే రవిక ృష? ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం భారతీయ విద్యా భవన్, బొమ్మిడాల శ్రీక ృష?మూర్తి ఆడిటోరియం నందు ఏర్పాటుచేసిన " డ్రగ్స్ నివారణ - యువతకు అవగాహన" సదస్సుకు హాజరైన ఆకే రవి క ృష? ప్రసంగిస్తూ నేటి సమాజంలో జరుగుతున్న నేరాలలో మత్తు పదార్థాల వలన మాదక ద్రవ్యాల వలన జరుగుతున్న నేరాలు అధికంగా ఉన్నాయని వీటిని అరికట్టడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఈగల్ పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేసినదని, మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు గంజాయి సాగు చేస్తున్న వారి మీద కఠిన చర్యలు తీసుకుని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈగల్ వింగ్ పనిచేస్తుందని శ్రీ ఆకే. రవి క ృష? తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత్తు పదార్థాలను అధిక శాతం లో వినియోగిస్తున్న వారు ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులు ఉండటం దురద ృష్టకరమని, దీనిని నివారించే నిమిత్తం రాష్ట్రవ్యాప్తంగా అన్ని కళాశాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి మత్తు పదార్థాల వలన కలుగు దుష్పరిణామాలను వివరించడం జరుగుతున్నదని తెలిపారు. నిషేధిత మత్తు పదార్థాలను, మాదక ద్రవ్యాలను వినియోగించినా, అక్రమ రవాణా చేసిన వారి మీద కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రెడ్ క్రాస్ రాష్ట్ర కోశాధికారి శ్రీ రామచంద్ర రాజు మాట్లాడుతూ చెడు వ్యసనాలకు గురవుతున్న యువత లో మార్పు తెచ్చి బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడానికి ఈగల్ వింగ్ హెడ్ శ్రీ ఆకే రవి క ృష? గారు ప్రత్యేక చొరవతో శ్రమిస్తున్నారని వారి క ృషి అభినందనీయమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఈగల్ వింగ్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని కళాశాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి విద్యార్థినీ విద్యార్థులలో పరివర్తన తెచ్చేందుకు క ృషి చేయనున్నట్లు రాజు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని కళాశాలలో యూత్ రెడ్ క్రాస్ వింగ్స్ ద్వారా ఇటువంటి సామాజికహిత కార్యక్రమాలను నిర్వహిస్తామని, తద్వారా కళాశాల స్థాయి నుంచే విద్యార్థిని విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దడానికి అవకాశం కలుగుతున్నదని తెలిపారు. మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల డైరెక్టర్ విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీ మట్టుపల్లి మోహన్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మాదకద్రవ్యాలను వాడుతున్న వారిలో పురుషుల కన్నా మహిళలు అధికంగా ఉండటం దురద ృష్టకరమని, తల్లిదండ్రులు నిరంతరం తమ పిల్లల ప్రవర్తన, అలవాట్లపై ప్రత్యేక ద ృష్టి పెట్టి క్రమశిక్షణగా మెలుగు విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మత్తు పదార్థలు చాలా సులువుగా అలవాటు అవుతాయని మానటం చాలా కష్టంగా ఉంటుందని దీనిని ద ృష్టిలో పెట్టుకొని అన్ని ప్రాంతాల్లో కౌన్సిలింగ్ సెంటర్స్ ఏర్పాటు చేసి వారిలో మార్పు వచ్చే విధంగా ప్రయత్నం చేయవలసి ఉన్నదని తెలిపారు. ఈ సందఠరేగా మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఐజి ఆకే. రవిక ృష? ప్రారంభించి రక్తదాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ పోలీస్ వింగ్ ఎస్పీ నగేష్ బాబు, డీఎస్పీ అరవింద్, తెనాలి రెడ్ క్రాస్ చైర్మన్ భానుమతి తదితరులు పాల్గొన్నారు.

# అఖండ జ్యోతిని వెలిగించిన చీఫ్ విప్ జివి , ఎంపీ లావు





**వినుకొండ చీఫ్ బ్యూరో జులై 6 పల్లెవెలుగు**
తొలి ఏకాదశి పర్వదినం సందఠరేగా శ్రీ రామలింగేశ్వర స్వామి కొండపై శాంతి ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అఖండ జ్యోతిని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులుజివి ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీక ృష?దేవరాయలు వెలిగించారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ అఖండ జ్యోతిని పూజించడం వలన ప్రజలకు ఎంతో శుభం జరుగుతుందని తెలిపారు. అఖండ జ్యోతిని 1000 కిలోల ఆవు నెయ్యి, 650 మీటర్ల ఒత్తితో ట్రస్ట్ వారు తయారు చేయడం ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు. తమిళనాడులోని

అరుణాచలం సమీపంలో తిరువణామలై వద్ద 72 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన అఖండ జ్యోతి మాదిరి గత నాలుగేళ్లగా వినుకొండ కొండపై ఏర్పాటు చేయడం ఎంతో విశేషం అన్నారు. అఖండ జ్యోతిని దర్శించుకునేందుకు భక్తులు వేలాదిగా కొండపైకి తరలిరావడం సంతోషక రమన్నారు.

ప్రతి ఏటా తొలి ఏకాదశి పర్వదినం రోజు కొండపై అఖండ జ్యోతి ప్రజ్వలన జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జెడిసిసి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

## సంపూర్ణ మద్దతు ఏఐకేఎస్



**ఎమ్మిగనూరు పల్లెవెలుగు జులై 6** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతంగా హక్కుల సాధనకై, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం,కార్మికుల హక్కుల సాధన కోసం ఈనెల 9న దేశవ్యాప్త సా ర్వత్రిక సమ్మె కు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్) సంపూర? మద్దతు తెలుపుతుందని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి కేసు జబ్బర్ తెలిపారు. అనంతరం ఆదివారం రోజున సిపిఐ కార్యాలయంలో ఏపీ రైతు సంఘం ముఖ్యుల నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వారు పాల్గొని పంపన్న గౌడ్, కే సి జబ్బర్ మాట్లాడుతూ మాట్లాడుతూ మోడీ ప్రభు త్వం గత పదకొండు సంవత్సరాలుగా కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించిందని, ఢిల్లీ నగరంలో రైతులు మద్దతు ధర చట్టం కోసం 13 మాసాలుగా రైతులకు ఆందోళన చేస్తే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి హామీ ఇచ్చి రైతులను మోసం చేసిందని వారు గుర్తు చేశారు. కార్మికులు అనేక దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి,నాలుగు కోడ్ లను ఏర్పాటు చేసి కార్మిక వర్గానికి తీరని ద్రోహం చేస్తున్నారని,మోడీ పాలనను గమనిస్తే పూర్తిగా పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు అనుకూలమైన విధానాలను రూపొందిస్తున్నాడని విమర్శించారు. కార్మికుల హక్కుల సాధన కోసం, రైతుల సం క్షేమం కోసం, అన్ని వర్గాల ప్రజల అభివ ృద్ధి కోసం, మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాల ని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా అన్ని జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక స మ్మెను ఈ నెల 9న జయప్రదం చేయాలని, సంఘటిత,అసంఘటిత రంగ కార్మికులతో, రైతులు కూడా పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ యాదవ్,

# గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి

## ఎమ్మార్వో ని కలిసిన మదిరే వీరేష్



**ఆదోని ప్రతినిధి,జులై 6,పల్లెవెలుగు:** ఆదోని నియోజకవర్గం లో ఉన్న ప్రతి గ్రామంలో భూ సమస్యలను పరిష్కరించే విధంగా ఎమ్మార్వో చర్యలు చేపట్టాలని ఎస్సీ సెల్ నాయకులు మధిరే వీరేష్ అన్నారు. ఆదోని ఎమ్మార్వోగా నూతన బాధ్యతలు చేపట్టిన రమేష్ ను వీరేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందఠరేగా వీరేష్ మాట్లాడుతూ నియోజకవర్గం లో ఉన్న ప్రజల యొక్క ప్రధాన సమస్య అయినటువంటి అడంగల్,ఆర్ఓఆర్ సమస్యలను ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని అందరికీ న్యాయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదేవిధంగా ప్రజలు నిత్యం వందలాది సంఖ్యలో ఎమ్మార్వో కార్యాలయానికి వస్తున్నారని, వచ్చే వారికీ కార్యాలయంలో త్రాగునీటి వసత కల్పించాలని ఆయన కోరారు. అదేవిధంగా దళితులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పైన ప్రత్యేక ద ృష్టి ఉంచాలని ఆయన కోరారు

# ఇంటింటి సర్వేలో తెలుగు తమ్ముళ్లు



**చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లెవెలుగు జూలై 6 :** కుప్పం పట్టణం మోడ్రన్ కాలనీ, దలవాయి కొత్తపల్లి ప్రాంతాలలో 11వ క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందఠరేగా వారు గడపగడపకు వెళుతూ ప్రజల సమస్యలను విచారిస్తూ, సంవత్సర కాలంగా తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తున్న పరిపాలనపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో టిడిపి అధికారం చేపట్టి సంవత్సరకాలం పూర్తయిన సందఠరేగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఇంటింటి సర్వే నిర్వహించి, ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాలనలో ప్రజలను భాగస్వాములు చేయాలన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి ఇంటింటి సర్వేకి పిలుపునిచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో 11వ క్లస్టర్ ఇన్చార్జి తిరుమగళ్, డీకేపల్లి యూనిట్ ఇంచార్జ్ నబి, బూత్ కన్వీనియర్ గనివుల్లా, కో కన్వీనర్ అంజద్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, మైనారిటీ యూత్ అధ్యక్షులు అస్లాం, స్థానిక మహిళ అధ్యక్షురాలు షహనాజ్, నాయకులు సోమశేఖర్, ఫరూక్, సమీర్, ఫైరోజ్, ఆర్ముగం, షణ్ముగం నాయుడు, డీకే పల్లి మణి, ఇరానే, ప్రకాష్, రవి, సురేష్, స్వామి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా రాష్ట్ర స్థాయి సర్వసభ్య సమావేశం

### రాష్ట్రం నలుమూలలనుండి భారీగా తరలివచ్చిన కార్యదర్శులు

### పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి : మంత్రి ఎన్ ఎం డి ఫరుక్



**నంద్యాల :** ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ సెక్రటరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం రాష్ట్రస్థాయి సర్వసభ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి గౌరవ ఎన్ఎండి. ఫరూక్ గారు న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి ద ృష్టికి తీసుకువచ్చారు. గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యల పైన మంత్రి సానుకూలంగా స్పందించారు. భవిష్యత్తులో జరగబోయే క్యాబినెట్ మీటింగ్ లో కానీ, ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి వర్యుల వారి ద ృష్టికి తెలియజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వి.రవికుమార్, జనరల్ సెక్రెటరీ బెనహర్, ట్రెజరర్ డి శేషన్న మరియు వివిధ జిల్లాల నుంచి కార్యదర్శులు సమావేశానికి హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ సెక్రటరీ అసోసియేషన్ వారు రాష్ట్రంలో ఉన్న ఇతర పంచాయతీ కార్యదర్శుల సంఘాలతో మాట్లాడి త్వరలో జే ఏ సి ఏర్పాటు చేసుకొని పంచాయతీ కార్యర్శుల సమస్యల పైన కార్యచరణ ప్రకటిస్తామని తెలియజేసినారు. ఈ రాష్ట్రస్థాయి సర్వసభ్య సమావేశంలో నంద్యాల జిల్లా పంచాయతీ కార్యదర్శుల నూతన అసోసియేషన్ ఏర్పాటు చేశారు.నంద్యాల జిల్లా కార్యవర్గం వివరాలు:ప్రెసిడెంట్: యశ్వంత్ కుమార్ జనరల్ సెక్రెటరీ: . వెంకటేశ్వర్లు ట్రెజరర్: .అంకన్న అసోసియేట్ ప్రెసిడెంట్: జమాలయ్య, వెంకటేశ్వర్లు వైస్ ప్రెసిడెంట్: అబ్దుల్ సలాం . సుంకన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# రైతే నా దైవం అధిక దిగుబడును మా లక్ష్యం

## జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ కె, కిరణ్ కుమార్



**ఎమ్మిగనూరు పల్లెవెలుగు జులై 6** పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, ఎమ్మిగనూరు మండలంలోని కలగట్ల, నాగలాపురం గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీా%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీా%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన %+వీ% శ్రీనివాస రెడ్డి,మరియు %ూవీ% లింగన్న, శేఖర్ కిరణ్ రైతులు పాల్గొన్నారు.

# బుట్టా రేణుక కి, బుట్టా శివ నీలకంఠ కి

## ధన్యవాదాలు తెలియజేసిన 22 బి.సి కుల సంఘాల నాయకులు





ఎమ్మిగనూరు పల్లెవెలుగు జూలై 6 ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ పార్లమెంట్ సభ్యురాలు,ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక కి మరియు పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ కి ఎమ్మిగనూరు 22 బి.సి కుల సంఘాల నాయకులు శాలువ కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు 22 బిసి కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ పట్టణంలో హిందూ స్మశాన వాటికలో కబ్జా చేసిన స్థలాన్ని బుట్టా రేణుక బుట్టా శివ నీలకంఠ ప్రత్యక్షంగా పరిశీలించి కబ్జాకు గురైన స్థలాన్ని ప్రత్యేక శ్రద్ధ చూపించి మున్సిపల్ కౌన్సిల్లో రద్దుపరిచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బుట్టా రేణుక మాట్లాడుతూ 22 కులాల హిందూ స్మశాన వాటిక కబ్జా కాబడిన స్థలం కౌన్సిల్లో రద్దు పరిచినందుకు చాలా సంతోషంగా ఉందని, ఎమ్మిగనూరు నియోజవర్గ అభివ ృద్ధికి మేము ఎల్లవేళలా ప్రతిపక్షం సహకరిస్తుందని, అధికారపక్షం హిందూ స్మశాన వాటికకు సహకరించాలని,లేనిపక్షంలో మేము ఎల్లవేళలా సహకరి స్తామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, రాష్ట్ర బీసీ సంయుక్త కార్యదర్శి ముగతి వీరుపాక్షి రెడ్డి రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి కే సునీల్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు,జిల్లా బిసి సెల్ కార్యదర్శి వడ్డే వీరేష్, 15వార్డు ఇంచార్జ్ ఫయాజ్ 22 బి.సి కుల సంఘాల నాయకులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ బాలరాజు పరామర్శించిన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే



మల్కాజిగిరి పల్లెవెలుగు 06: సీనియర్ పాత్రికేయులు, మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలరాజుకు ఇటీవల చెయ్యికి గాయమై శస్త్ర చికిత్రా అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారిని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదివారం స్థానిక జర్నలిస్టులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కలసి పరామర్శించారు. జర్నలిస్టులకు ఏ సమస్య ఉన్న తను అండగా ఉంటానని బాలరాజుకు కావలసిన ఆర్థిక సహాయాన్ని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగమేశ్వర్, వెంకటేష్,మనోహర్,మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ యాదవ్,బి కే శ్రీనివాస్,గుండ నిరంజన్, పిట్టల శ్రీనివాస్, వినోద్ యాదవ్,పిట్టల నాగరాజు,మబ్బు,పార్థసారధి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న నారాయణపురం రైతుల నిరాహార దీక్షలు.



కేసముద్రం, జులై 06(పల్లెవెలుగు): రెవెన్యూ అధికారులు చేపట్టిన ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం నారాయణపురం గ్రామ రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలంటూ మండలం లోని నారాయణపురం గ్రామంలో రైతుల రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఆరవ రోజు గ్రామంలోని రైతులు, మహిళలతో పాటు చిన్నారుల సైతం నిరాహార దీక్షలో కూర్చుని పొంగులేటి సారు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. రైతును రారాజుగా చేశామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో నారాయణపురం గ్రామ రైతుల సమస్యలకు పరిష్కారం లేదా అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేయడంలో ప్రభుత్వానికి వచ్చే లాభమేమిటో అర్థం కావడం లేదని, ఇప్పటికైనా రైతు ప్రభుత్వం చెప్పుకుంటున్న ప్రజా ప్రభుత్వంలో నారాయణపురం రైతుల వ్యవసాయ భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు అందజేయాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు.



## షుగర్ వ్యాధితో కాలు కోల్పోయిన అభాగ్యుడికి అండగా నిలిచిన మానవసేవే మాధవసేవ గ్రూప్ ప్రతినిధులు..

మల్కాజిగిరి పల్లెవెలుగు 06: మల్కాజిగిరి నియోజకవర్గం , వినాయక నగర్ డివిజన్ పరిధిలోని చంద్రగిరి కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న 30 సంవత్సరాల వ్యక్తి అశోక్ షుగర్ వ్యాధి కారణంగా కుడి కాలు ఇనొక్షన్ కావడంతో 20 రోజుల క్రితం వైద్యులు అశోక్ కుడి కాలుని తొలగించడం జరిగింది. అశోక్ జీవనోపాధి కోల్పోయి తనకు ఆర్థిక సంక్షోభం ఏర్పడడంతో ఇల్లు గడవడానికి , వైద్యానికి కూడా డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని మానవసేవే మాధవ సేవ వాట్సాప్ గ్రూప్ సభ్యురాలు అయిన అనిత సదరు విషయాన్ని గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజుకు తెలియజేయడంతో అశోక్ పరిస్థితిని గ్రూప్ సభ్యులకు వివరించి గ్రూప్లో ఉన్న సభ్యుల తో పాటు తన చిన్ననాటి బేగాస్ హై స్కూల్ మిత్రుల సహకారంతో ఆదివారం అశోక్ నివాసానికి వెళ్లి అతన్ని పరామర్శించి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు మాట్లాడుతూ 30 సంవత్సరాల్లోనే అశోక్ కి ఇలాంటి పరిస్థితి ఏర్పడడం బాధాకరమని, మల్కాజిగిరి నియోజకవర్గంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీ నాయకులు, స్వఛ్ఛంద సంస్థ ప్రతినిధులు, మల్కాజిగిరి పురప్రజలు అశోక్ కు అండగా నిలిచి తమకు తోచిన సహాయాన్ని అందించవలసిందిగా కోరారు. ఎవరైనా అశోక్ కి సహాయం చేయదలిస్తే 9573894447 నంబర్కు గూగుల్ పే, ఫోన్ పే ద్వారా తమ సహాయాన్ని అందించని తెలిపారు. కార్యక్రమంలో మానవసేవే మాధవసేవ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రషీద్ , వెంకటరమణ, అనిత, జంగాల శ్రీరామ్ యాదవ్, తుపాకుల రమేష్ , తదితరులు పాల్గొన్నారు.



## ములుగు మార్కెట్ కమిటి చైర్మనుగా నియమితులైన రేగ కళ్యాణి

**ములుగు మార్కెట్ కమిటి చైర్మనుగా నియమితులైన శుభ సందర్భంగా మంత్రి సీతక్క గారిని కలిసి ఆశీర్వాదాలు తీసుకున్న ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి ...**

**మంత్రి సీతక్క ఋణం తీర్చుకోలేను అని, నన్ను నమ్మి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి నియామకం కోసం కృషి చేసిన సీతక్క కి ప్రత్యేక ధన్యవాదాలు...**

**అనంతరం మార్కెట్ కమిటి చైర్మనుగా నియమితులైన రేగ కళ్యాణిని శాలువాతో సత్కరించిన మంత్రి సీతక్క ...**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లెవెలుగు) జులై 6 ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ కార్యాలయం నందు రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివ ృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా మార్కెట్ కమిటి చైర్మనుగా నియమితులైన ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి మర్యాదపూర్వకంగా కుటుంబ సమేతంగా కలిసి సీతక్క ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భముగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పార్టీ అభివ ృద్ధి కొరకు కృషి చేసే ప్రతి ఒక్క కార్యకర్తకు తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుంది అని, దానికి నిదర్శనం రేగ కళ్యాణి కి ములుగు మార్కెట్ కమిటి చైర్మన్ పదవి లభించడమే ఉదాహరణ అని చెబుతూ, ప్రతి ఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో పని చేస్తే ఉన్నత పదవులు తప్పక లభిస్తాయని తెలియజేశారు. అలాగే నూతనంగా ములుగు మార్కెట్ కమిటి చైర్మనుగా నియమితులైన రేగ కళ్యాణి కి శాలువాతో సన్మానించి, అభినందనలు తెలియజేశారు. అలాగే వారిని నిత్యం ప్రజలలో ఉంటూ, ప్రజలకు మార్కెట్ కమిటి ద్వారా చేయాల్సిన ప్రతి పని దగ్గరుండి చేపించి ప్రజల దగ్గర మంచి పేరును సంపాదించి, కాంగ్రెస్ పార్టీ గౌరవాన్ని నిలుపుకోవాలని, అలాగే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు, ఆదర్శాలకు అంకితమై, నీతి, నిజాయితీ, నిబద్దత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరించి, సహచర కార్యకర్తలు, పార్టీ కమిటీలతో కలిసి అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, ములుగు జిల్లాలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జిల్లా వ్యాప్తంగా పార్టీని అన్ని రంగాలలో పటిష్ట పరిచి మరింత విస్తరించడానికి కృషి చేయాలని కోరుచున్నానని ఈ సందర్భముగా తెలియజేశారు ఈ సందర్భంగా ములుగు మార్కెట్ కమిటి చైర్మనుగా నియమితులైన రేగ కళ్యాణి మాట్లాడుతూ ఒక క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పార్టీ అభ్యున్నతికి, పార్టీ ఆదేశాలకు అనుగుణంగా అహర్నిశలు కృషి చేస్తానని పార్టీ సమావేశాలకు అందుబాటులో ఉండి, కాంగ్రెస్ పార్టీ పథకాలను నిజమైన అర్హులకు అందజేసేలా కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ అభివ ృద్ధికి అహర్నిశలు పని చేసి అభివ ృద్ధి పథంలో నడుపుతానని, కాంగ్రెస్ పార్టీ అభివ ృద్ధి కొరకు నా శక్తి మేరకు పని చేస్తానని తెలియజేశారు. అదేవిదంగా నన్ను నమ్మి నాకు మార్కెట్ కమిటి చైర్మన్ పదవి యొక్క నియామకానికి కృషి చేసిన మంత్రివర్యులు దనసరి సీతక్కకి, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ కి, ప్రతి విషయంలో నా వెన్నంటే నిలిచి, నాకు ప్రతి విషయంలో అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు మరియు మిత్రులకు పేరు, పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. అలాగే మార్కెట్ కమిటి చైర్మనుగా నా బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, రైతులకు అందుబాటులో ఉండి రైతు సమస్యలను పరిష్కరించడంలో నా వంతు పాత్ర పోషిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, కార్మిక శాఖా జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇరుసవడ్ల వెంకన్న, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ గార్లతో పాటుగా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.



## మంత్రుల పర్యటనలో భాగంగా రెండు పార్టీల నాయకులతో సమావేశం

### ములుగు డి.ఎస్.పి




ములుగు జిల్లా బ్యూరో ( పల్లెవెలుగు జూలై 6: ములుగు పోలీస్ స్టేషను పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తంగా కాంగ్రెస్ పార్టీ మరియు బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన మండల స్థాయి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో, కాంగ్రెస్ మరియు బి ఆర్ ఎస్ పార్టీలు జూలై 7 సోమవారం రోజున తమ తమ నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని అనుమతి కోరిన విషయం తెలియజేశారు. అయితే, అదే రోజున ములుగు జిల్లాలో మంత్రివర్యుల పర్యటన ఉన్న నేపథ్యంలో, శాంతి భద్రతల ద ృష్ట్యా ఇరు పార్టీల నిరసన కార్యక్రమాలకు అనుమతి ఇవ్వలేమని వారికి స్పష్టంగా తెలియజేయబడింది. కానీ, ఎవరైనా పోలీసు అధికారుల ఉత్తర్వులను ఉల్లంఘించిన పక్షంలో, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇరు పార్టీల నాయకులకు తెలియజేయడమైనది. ఇందులో భాగంగా, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఇరు పార్టీల నాయకులను కోరడమైనది.

## మానవ హక్కులపై షార్ట్ ఫిల్మ్ పోటీలు - 2025



ములుగు జిల్లా బ్యూరో ( పల్లెవెలుగు ) జులై 6 : జాతీయ మానవ హక్కుల కమిషన్ ( ఎన్ హెచ్ ఆర్ సి ), న్యూఢిల్లీలోని మానవ హక్కులపై అవగాహన పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం షార్ట్ ఫిల్మ్ పోటీలు నిర్వహిస్తున్నదని, 2025 సంవత్సరానికి గాను 11వ ఎడిషన్ షార్ట్ ఫిల్మ్ పోటీలు ప్రకటించబడినట్లు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ పోటీలకు అన్ని వయస్సుల వారు పాల్గొనవచ్చునని, మానవ హక్కులపై రూపొందించిన షార్ట్ ఫిల్మ్ల పోటీలలో పాల్గొనే వారు ఆగస్టు 31, 2025 లోగా ఎన్ హెచ్ ఆర్ సిషార్ట్ఫిల్మ్ ఏజిమెయిల్.కమ్ కు దరఖాస్తు తో పాటు రూపొందించిన 3 నుండి 10 నిమిషాల నిడివి గల షార్ట్ ఫిల్మ్ పంపించాల్సి ఉంటుందని అన్నారు. విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ బహుమతి రెండు లక్షలు, ద్వితీయ బహుమతి లక్ష యాభై త ృతీయ బహుమతి లక్ష రూపాయలు నగదు బహుమతి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ములుగు జిల్లా ప్రజలు, విద్యార్థులు, కళాకారులు, ప్రజలు, ఎన్.జి.ఓలు, గ్రామ పంచాయతీలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల విద్యార్థులు పాల్గొని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమం ద్వారా మానవ హక్కులపై అవగాహన పెంపు, నూతన ఆలోచనలకు ప్రోత్సాహం, స ృజనాత్మకతకు గుర్తింపు లభించనుందని ఆయన పేర్కొన్నారు.

## మంత్రుల జిల్లా పర్యటనతో నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు.



ములుగు జిల్లా బ్యూరో ( పల్లెవెలుగు) జులై 6 : ములుగు జిల్లా కలెక్టరేట్ లో సోమవారం (07/07/2025) రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం వాజేడు మండలం లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పర్యటన నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. వచ్చే సోమవారం యథావిధిగా జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

## ఏపీలో దోమల నివారణ కోసం ఏఐ సాయం

ఆంధ్రప్రదేశ్లో దోమల బెడదకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం అధునాతన సాంకేతికతను రంగంలోకి దించుతోంది. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టే లక్ష్యంతో కృత్రిమ మేధ (ఏఐ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) ఆధారిత 'స్మార్ట్ మస్కిటో సర్వైలెన్స్ సిస్టమ్' (%వావీశీూా%)ను ప్రారంభించనుంది. ఈ మేరకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివ ృద్ధి శాఖ (%హీూఖణ%) ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ స్మార్ట్ విధానంలో భాగంగా, రాష్ట్రంలోని ఆరు ప్రధాన నగరాల్లో పైలట్ ప్రాజెక్టుగా 66 ప్రాంతాల్లో ఏఐ ఆధారిత సెన్సార్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ స్మార్ట్ సెన్సార్లు దోమల జాతి, వాటి లింగం, సాంద్రత, ఆ ప్రాంతంలోని ఉష్?గ్రత, తేమ వంటి వివరాలను నిరంతరం గుర్తిస్తాయి. ఏదైనా ప్రాంతంలో దోమల సాంద్రత నిర్దేశిత స్థాయికి మించితే వెంటనే అధికారులకు హెచ్చరికలు పంపుతాయి. ఈ డేటా మొత్తం ఒక సెంట్రల్ సర్వర్కు చేరి, అక్కడి నుంచి అధికారులు రియల్ టైమ్ డాష్బోర్డు ద్వారా పర్యవేక్షిస్తారు. ఈ విధానం వల్ల ప్రస్తుతం గుడ్డిగా మందులు చల్లే పద్ధతికి స్వస్తి పలికి, కేవలం అవసరమైన చోట మాత్రమే డేటా ఆధారంగా చర్యలు తీసుకుంటారని అధికారులు తెలిపారు. విశాఖపట్నంలో 16, విజయవాడలో 28, కాకినాడలో 4, రాజమహేంద్రవరంలో 5, నెల్లూరులో 7, కర్నూలులో 6 చొప్పున మొత్తం 66 ప్రాంతాల్లో ఈ పైలట్ ప్రాజెక్టును త్వరలో ప్రారంభించనున్నారు. పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్, డైరెక్టర్ పి. సంపత్ కుమార్ ఇటీవల ఈ టెక్నాలజీ పనితీరును సమీక్షించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com